RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 01 అక్టోబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:103

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది

రూ.500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ ఇవ్వడం,
200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం
బకాయి పడ్డట్టా..?
ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచడం బకాయి
పడ్డట్టా..?
టీపీసీసీ అధ్యక్షులు
ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు, అనిల్ యాదవ్ ఎంపీ, నూతి శ్రీకాంత్ బీసీ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి,

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బీసీ రిజర్వేషన్లతో మరోసారి నిరూపితమైంది.

బీసీ రిజర్వేషనులు కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్

బీజేపీ తో బిఆర్ ఎస్ ఒకటే. కలిసే సంసారం చేస్తున్నారు

బిజెపి – బిఆర్ ఎస్ ఒక్కటై కుట్ర పూరితంగా కాంగ్రెస్ పై విష ప్రచారం

. తెలంగాణకి బిఆర్ ఎస్ చేసిన బాకీకి (అప్పులకు)మేము వడ్డీలు కడుతున్నాం

బకాయిల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి కేసిఆర్

బీఆర్ఎస్ 'బకాయి కార్డు' ప్రచారంపై దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందని జనాలు నవ్వుకుంటున్నారు.

బిఆర్ఎస్ బాకాయి కార్డు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు 'బకాయి' అనే పదం కూడా ఎత్తే అర్హత లేదు.

నిరుద్యోగుల కలలు సాకారం చేస్తే బాకీ పడ్డట్ట?

మిగతా 2లో



ప్రజాబలం

01 అక్టోబర్ 2025 బుధవారం

# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది

## ఉద్యోగాల భర్తీలో ప్రజాప్రభుత్వ చిత్తశుద్ధి..

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మొదలైన నాటి నుండి ప్రభుత్వ ఉద్యోగాల కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. అందుకు ఉదాహరణే 60 వేల ఉద్యోగాల నియామక పత్రాల అందజేత. గత ప్రభుత్వ ఏలుబడిలో ఉప ఎన్నికలు వస్తే గానీ ఉద్యోగాలు గుర్తుకు రావు. ఒక వేళ నోటిఫికేషన్ ఇచ్చినా, దాంట్లో ఎన్నో కొర్రీలను సాకుగా చూపించి వ్యవహారం అంతా అప్పటి టీఎస్‌పీఎస్సీ, కోర్టుల మధ్యనే నలిగేటట్లు చేశారు. న్యాయ, సాంకేతిక పరమైన చిక్కులను పట్టించుకోకపోగా జిరాక్స్, జాబ్ కన్సల్టేషన్ సెంటర్లలో ప్రశ్న పత్రాలను అమ్ముకున్న దౌర్భాగ్య పరిస్థితులను చూశాం. విద్యార్థుల జీవితాలను ఆగం చేసి వారిని సామాజికంగా, ఆర్థికంగా కుంగుబాటుకు గురిచేసి ఈరోజు కొంతమంది రాజకీయ నిరుద్యోగులను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ విద్యార్థి, నిరుద్యోగుల మీద రాజకీయం చేస్తోంది. దశాబ్దకాల పరిపాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డీఎస్సీని నిర్వహించకుండా తండా, గూడాలు, మారుమూల పల్లెల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల మూసివేతకు కారణమయ్యారు. దీంతో ఇంగ్లీష్ విద్యతోనే భవిష్యతు ఉందని భావించి పేదవాళు వారి పిల్లలను ప్రైవేటు బడులలో చదివించసాగారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆ ఆర్థిక భారాన్ని వాళ్లు అలవాటు చేసుకోవాల్సి వచ్చింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 11,062 పోస్టుల నోటిఫి కేషన్ జారీ చేసి పరీక్షలను నిర్వహించిన 3 నెలలలోపే నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేసి ప్రభుత్వ పాఠశాలల పునరుత్తేజానికి దోహదపడి చరిత్ర సృష్టించింది. కేజీ టూ పీజీ నాణ్యమైన ఉచిత విద్య అని మోసం చేసిన వారికి ఈ విషయం జీర్ణం కాకపోవచ్చు. కానీ పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందనేది వాస్తవం. ఎల్బీ స్టేడియం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాఫ్ నర్స్, జేఎల్, డీఎల్, పోలీస్, టీచర్స్, ఏఈఈ, గ్రూప్-4, ఏఈ, ఏఈఓ(అగ్రికల్చర్), రెవిన్యూ(జీపీఓ)... ఇలా 60 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలను అందించి తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగుల్లో ఒక బలమైన విశ్వాసాన్ని నెలకొల్పారు. ఈ అన్ని ఉద్యోగాలు ఏదో ఒక కారణంగా కోర్టుల చుట్టూ తిరిగుతుంటే టీజీపీఎస్సీకి దిశానిర్దేశం చేయించి న్యాయపరమైన చిక్కులు వాటిపైన లేకుండా సీఎం చొరవ తీసుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేవి తెలంగాణకు ఒక పెద్ద భావోద్వేగ అంశం. కానీ దాన్ని కేవలం వారి కుటుంబానికి సంబంధించిన అంశంగా మార్చుకున్న గత పాలకులు ఈ రోజు వారి మధ్య జరగాల్సిన నియామకాల కోసం కుటుంబంలో వారికి వారే కొట్టుకుంటున్నారు. ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులకు ఇచ్చి ప్రజా పాలనలో వారిని భాగస్వాములను చేద్దామని ప్రయత్నిస్తుంటే పదేళ్లు నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ ఒకవైపు, సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాల పేరిట పంగనామాలు పెట్టిన బీజేపీ మరోవైపు.. సోషల్ మీడియా ద్వారా కొంతమంది రాజకీయ నిరుద్యోగులను ఉసిగొల్పి, వారికి అన్ని రకాల సహాయ సౌకర్యాలను అందిస్తూ నిజమైన అభ్యర్థులను భీతిల్లేలా చేస్తున్నాయి. అందులో భాగంగా గ్రూప్-1 ఉద్యోగాలు 3 కోట్లకు అమ్ముకున్నారని గత ఏలుబడిలో పేపర్లు అమ్ముకున్న కీలక మాజీ మంత్రి విమర్శించారు. 563 పోస్టులకు గాను లెక్కగట్టి 17 వందల కోట్ల లావాదేవీలు జరిగాయని గుడ్డిగా విమర్శించారు. ఇదే విషయాన్ని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు ప్రెస్ క్లబ్ వేదిక నుంచి, ఆధారాలు ఉంటే చూపియండని గట్టిగా అడిగే సరికి మాజీ ఐటీ మంత్రి తోకముడుచుకున్నారు.నిరుద్యోగుల భుజాలపై తుపాకీ పెట్టి ప్రజా ప్రభుత్వాన్ని కాల్చాలనుకునే వారి కుటిల నీతిని తెలంగాణ ప్రజలు గమనిస్తూ ఉన్నారు. గ్రూప్-1 ఉద్యోగాల విషయంలో హైకోర్టు సింగిల్ బెంచ్ జడ్జిమెంటును డివిజన్ బెంచ్ జడ్జిలు సస్పెండ్ చేసిన తరుణంలో కోర్టు చాలా స్పష్టంగా చెప్పిన విషయం ఏమిటంటే ఆధారాలను ప్రధాన అంశంగా చూడకుండా కేవలం పిటిషనర్ చెప్పిన నోటి వ్యాఖ్యలనే అంశాలుగా పరిగణలోకి తీసుకొని జడ్జిమెంట్ ఇవ్వడం కరెక్ట్ కాదని, ఈ జడ్జిమెంట్‌లో శాస్త్రీయత లోపించిందని కోర్ట్ తేల్చి చెప్పేసింది. అక్రమాలు జరిగాయని అభ్యర్థులు ఎలా చెబుతున్నారు? వాటికి ఆధారం ఏమిటి? పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయా? మాస్ కాపింగ్, లికేజ్ జరిగిందా? పక్షపాతంతో వ్యవహరించారా? తదితర అంశాలపై ఆధారాలతో స్పష్టత ఇవ్వాలని హైకోర్టు ఘాటుగా ప్రశ్నించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసిన తరువాత బోర్డులో ఎటువంటి తప్పిదాలు జరిగినా ఉపేక్షించమని అధికారులను దిశానిర్దేశం చేసి, ఒక నిజాయితీ గల ఐఏఎస్ ఆఫీసర్ అయిన బుర్రా వెంకటేశంని చైర్మన్‌గా నియమించారు. గ్రూప్-1,2,3 నియామకాలు త్వరితగతిన జరిగిపోతే కొత్త నోటిఫికేషన్‌ని జాబ్ క్యాలెండర్ ద్వారా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్న సందర్భంలో ప్రతిపక్షాలు ఈ విషయాన్ని ఓర్వలేక లక్షలు ఫండింగ్ చేసి ఒక వర్గ నిరుద్యోగులను రెచ్చగొట్టి నిజమైన అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేయడమే.. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న విద్యార్థి లోకం కూడా ఈ రాజకీయ నిరుద్యోగుల వలలో చిక్కు కోకుండా జాబ్ క్యాలెండర్ ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలతో అర్హతను పొంది ప్రజా పాలనలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాం.

మొదటి పేజీ తరువాయి

రైతు భరోసా ఇస్తే బాకీ పడ్డట్ట?
ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు..?
బిఆర్ ఎస్ పాలనలో ఎంతమందికి దళిత బంధు ఇచ్చారు?
రూ.500 సబ్సిడీతో గ్యాస్ సిలిండర్ ఇవ్వడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం బకాయి పడ్డట్టా..? ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచడం బకాయి పడ్డట్టా..?
ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం, రైతు భరోసా ఇవ్వడం, వరికి బోనస్ ఇవ్వడం బకాయి పడ్డట్టా..?
రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం బకాయి పడ్డట్టా..?
ఇచ్చిన హామీలను నెరవేర్చడం బకాయి పడడమా..? బీఆర్ఎస్ ప్రచారం ఎంతో లోపాభూయిష్టంగా, హాస్యాస్పదంగా ఉంది.
కాళేశ్వరం, ఫార్ములా కార్ రేస్, పలు ప్రభుత్వ పథకాల్లో స్కాంలు చేసిన బీఆర్ఎస్ బండారం ఒక్కొక్కటి బయట పడుతుండడంతో దిక్కుతోచక 'బకాయి కార్డు' పేరుతో మోసపూరిత ప్రచారం చేస్తుంది.
పదేళ్ల బిఆర్ఎస్ పాలన నవాబు పాలన
తెలంగాణను సర్వ నాశనం చేసింది మీరు
తెలంగాణలో 40 లక్షల మందికి రేషన్ కార్డులు బాకీ పడ్డది మీరు కదా?
ఎరువుల పేరిట కేంద్రంలోని బీజేపీ మోసం చేస్తోంది
జీఎస్టీ పేరిట వేల కోట్లు కేంద్రంలోని బీజేపీ దోచుకుంది
పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ చేసిన రుణ మాఫీ ఎంత?
ప్రజల మనసులో కాంగ్రెస్ పార్టీ ఉంది
స్థానిక సంస్థలో ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు గెలుచుకుంటాం
జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుంది
బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీని అడిగే దమ్ము ఈటల, బండి సంజయ్,అరవింద్ కి లేదా?
ఈటల రాజేందర్ కి సూటి ప్రశ్న? బీసీ బిల్లులు గురించి మాట్లాడారా?
బీసీల నోటి కాడా ముద్ద లాక్కునే ప్రయత్నం బీజేపీ చేస్తోంది
దేశంలో ఎక్కడ లేని విధంగా కుల సర్వే నిర్వహించాం
రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల బృందం కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాం
బీసీ రిజర్వేషన్ల గురించి అర్హత బీజేపీ నేతలకు లేదు,పార్టీలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వండి
బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీ నేతలు ఎందుకు ముందుకు రావడం లేదు
బీసీ రిజర్వేషన్లపై సంకల్పం తో ముందుకు వెళు_న్నామా
బీసీ రిజర్వేషన్లపై కోర్టు తీర్పు సానుకూలంగా వస్తుందని ఆశిస్తున్నాం
జీఎస్టీ ద్వారా 8 ఏళ్ల ప్రజల సొమ్ము కేంద్రంలోని బీజేపీ దోచుకుంది
హైడ్రా రావాల్సిన అవసరం పై అనేక సార్లు ప్రస్తావించాను
హైడ్రాను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను
హైడ్రా రూపకల్పన దూర దృష్టి తో తీసుకున్న నిర్ణయం
ఆదిత్య కన్స్ట్రక్షన్ నిర్మాణం పై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంది

# అప్పుడు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలోనే గ్రూప్-1 నియామకాలు

**పదేళ్లలో నిరుద్యోగుల కలలు కలలుగానే మిగిలాయి**
**నేడు ప్రజా పాలనలో నిజమవుతున్నాయి**
**స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖకు వన్నెతేవాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





హైదరాబాద్ :- ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వారి కలలను నిజం చేస్తోందని అన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ -1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్ %ఒ% రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి గారు వారిని అభినందించారు.

ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011 లో గ్రూప్ -1 కు నోటిఫికేషన్ జారీ చేయగా, 2018 లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తే మీరేంది భర్తీ చేసేది, తెలంగాణ సాధించుకున్నతర్వాత స్వరాష్ట్రంలో మా ఉద్యోగాలను మేమే భర్తీ చేసుకుంటామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తని ఆ పార్టీ నాయకులు ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమన్నారు

ఉద్యోగాలు ఇవ్వాలన్నా , పేదలకు అండగా ఉండాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వాలతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేసి ప్రజాప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనూ గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి నియామకాలు జరిపిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో క్రమం తప్పకుండా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ -1 నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ చేసేవారని ఏ ఉద్యోగిని అడిగినా ఫలాన సంవత్సరంలో నియమితులయ్యామని చెప్పేవారు. కానీ దురదృష్టవశాత్తు గడచిన పదేళ్లలో ఒక్క గ్రూప్-1 ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యోగాల భర్తీకి సంబంధించిన టిజిపిఎస్సిని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ఈ దశలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం టిజిపిఎస్సిని పూర్తిగా ప్రక్షాళన చేసి గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లు జారీ చేయడమేకాకుండా ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తోందని అన్నారు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొంతమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబట్టారు.

గత ప్రభుత్వం స్టాంప్స్ %ఒ% రిజిస్ట్రేషన్ శాఖను ఒక ఆదాయ వనరుగానే చూసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని కార్పోరేట్‌కు ధీటుగా అత్యంత ఆధునిక వసతులతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను పెంచాలని ఈ సందర్భంగా కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్లకు మంత్రిగారు సూచించారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన యువ క్రికెటర్ తిలక్ వర్మ.





ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్ పై భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ. ఈ సందర్భంగా తిలక్ వర్మను సత్కరించి అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి క్రికెట్ బ్యాట్ ను బహూకరించిన తిలక్ వర్మ.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు

# సంఘ సంస్కర్త రఘుపతి వెంకటరత్నం

రఘుపతి వెంకటరత్నం నాయుడు ( అక్టోబరు 1, 1862 – మే 26, 1939) విద్యావేత్తగా, సంఘ సంస్కర్తగా, పవిత్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి, శ్వేతాంబ రుడై, బ్రహ్మర్షిగా తెలుగు ప్రాంతాలలో పేరుపొందిన వ్యక్తి. స్త్రీల సహవిద్యకు ఆద్యుడు. కుల వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. బ్రహ్మ సమాజమ న్నా, సంఘసంస్కరణో ద్యమమన్నా, కందుకూరి వీరేశలింగం పంతులుతో పాటు రఘుపతి వెంకటరత్నం నాయుడు పేరు గుర్తుకు రాక మానదు.రఘుపతి వెంకటరత్నం నాయు డు 1862, అక్టోబరు 1 న జన్మించాడు. తండ్రి అప్పయ్య నాయుడు సుబేదారుగా పనిచేస్తూ ఉత్తర భారతాన ఉండడంతో నాయుడు విద్యా భ్యాసం చాందా (చంద్రపూర్) నగరంలో మొదలయింది. హిందీ, ఉర్దూ, పర్షియన్ భాషలలో ప్రవేశం కలిగింది. తండ్రికి హైదరాబాదు బదిలీ కావడంతో, అక్కడి నిజాం ఉన్నత పాఠశాలలో చదువు కొనసాగించాడు. తరువాత మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో పట్టభద్రుడై, తరువాత ఎం.ఏ, ఎల్.టి కూడా పూర్తిచేసాడు. ఎం.ఏ. కాగానే మద్రాసు పచ్చయప్ప కళాశాలలో ఇంగ్లీషు ఆచార్యునిగా పని చేసాడు. 1904లో కాకినాడ లోని పిఠాపురం రాజా కళాశాల (పి.ఆర్.కళాశాల) ప్రిన్సిపాలు గా ప్రమాణ స్వీకారం చేసి సుదీర్ఘకాలం అదే పదవిలో కొనసాగాడు. 1911లో కళాశాలలో మొదటి సారిగా స్త్రీలను చేర్చుకుని సహవిద్యకు ఆద్యుడయ్యాడు. 1925లో మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా నియమితు డయ్యాడు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు బిల్లును రూపొందించి శాసనసభలో ఆమోదింప జేసాడు. 1924లో బ్రిటిష్ ప్రభుత్వంచే నైట్ హుడ్ పురస్కారాన్ని పొందాడు. 1927లో పరిషత్తు మొదటి స్నాతకోత్సవంలో నాయుడును గౌరవ డాక్టరేటుతో సత్కరిం చింది.1889లో భార్య మరణించిన తరువాత మళ్ళీ పెళ్ళిచేసుకోక, జీవితాంతం తెల్లటి దుస్తులే ధరించాడు. ఆయనను శ్వేతాంబర ఋషి అనేవారు. పేద విద్యార్థులను, అనాథలను చేరదీసి విద్యావకాశాల కల్పనకు కృషి చేశాడ. నెలసరి ఆదాయంలో కొద్దిభాగం ఉంచుకుని మిగతాది బీద విద్యార్థులకే వినియోగించే వాడు. విజ్ఞానాభివృద్ధి కొరకు తన గురువైన డా.మిల్లర్ పేరిట మద్రాసు విశ్వ విద్యాలయంలో పదివేల రూపాయలతో ఒకనిధిని కూడా ఏర్పాటు చేసాడు. మహిళా విద్యా వ్యాప్తికై ఆయన ఎంతో కృషిచేసాడు. పి.ఆర్ కళాశాలలో స్త్రీలకు ప్రవేశం కల్పించడమే కాక, వెనుకబడిన వర్గాల, బీద విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యం ఏర్పాటు చేసాడు. బ్రహ్మసమాజంలో చేరి, కాకినాడలో ఉపాసనా కేంద్రాన్ని నిర్మించాడు. బ్రహ్మసమాజ సిద్ధాంతా లలో ముఖ్యమైన 'కులవ్యవస్థ నిర్మూలన'కు కృషిచేసాడు. మద్యనిషేధం కొరకు శ్రమించాడు. 1923లో మద్రాసు శాసనమండలి సభ్యుడుగా ఉన్నప్పుడు మద్య నిషేధం బిల్లు కొరకు ప్రభుత్వాన్ని వత్తిడి చేసాడు. వేశ్యావృత్తి నిర్మూలనకు కృషిచేసాడు. శుభకార్యాలలో భోగం మేళాల సంప్రదాయాన్ని వ్యతిరేకించాడు. పీపుల్స్ ఫ్రెండ్, ఫెలో వర్కర్స్ అనే పత్రికలకు సంపాదకత్వం నిర్వహించాడు.రఘుపతి వెంకటరత్నం నాయుడు వివిధ రంగాల్లో ఆయన కృషికి గుర్తింపుగా శ్వేతాంబర ఋషి, అపర సోక్రటీసు, కులపతి, దివాన్ బహదూర్, కైజర్–ఇ–హింద్, సర్ తదితర పురస్కారాలు, బిరుదులు లభించాయి. 1939 మే 26న రఘుపతి వెంకటరత్నం నాయుడు మరణించాడు. ప్రముఖ సినిమా నిర్మాత, పంపిణీదారు, ప్రదర్శకుడు అయిన రఘుపతి వెంకయ్య నాయుడు ఆయన సోదరుడు.

## ఎక్కాడో తగ్గాలో... నెగ్గాలో దీటీజ్ చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబర్ 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత. ఆయన పార్టీని గత నాలుగు దశాబ్దాల నుంచి ఒంటిచేత్తో నడిపిస్తున్నారు. నాలుగుసార్లు అధికారంలోకి తేగలిగారు. కూటమితో నెగ్గారని కొందరు విమర్శించవచ్చు కానీ, ఆ కూటమిలోని మిత్ర పక్షాల ఇగోలను సంతృప్తి పరుస్తూ, వారు నొచ్చుకోకుండా నిర్ణయాలు తీసుకుంటూ తాను అనుకున్న పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లే నేతల్లో చంద్రబాబు నాయుడు ముందుంటారు. ఎందుకంటే చంద్రబాబు నాయుడుకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలుసు. తమ బలం.. ఎదుటి వారి బలహీనత.. ప్రత్యర్థికి అందిపుచ్చుకునే అవకాశం ఇవ్వకపోడం వంటి వాటిల్లో చంద్రబాబును మించిన నాయకుడు మరొకరు ఉండరు. నిజానికి ఎన్నడూ లేనిది కూటమి ప్రభుత్వానికి అధినేతగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తన పరిధిలో ఉన్నంత వరకూ కూటమిలోని మిత్ర పక్షాలకు తగిన గౌరవంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాలుగా పదవులు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు వెనకాడరు. కేంద్ర ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకున్నా మోదీని ఇబ్బంది పెట్టకుండా తన మద్దతు అవసరం అని తెలిసినప్పటికీ కేవలం రెండు కేంద్ర మంత్రి పదవులతోనే సరిపెట్టుకున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అసవరమైన నిధులను, ప్రాజెక్టులను తేవడంలో కొంత సక్సెస్ అయ్యారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలంటే కేంద్రంతో కయ్యం కంటే స్నేహం మంచిదని భావించి గొంతెమ్మ కోరికలకు పోకుండా తగ్గి ఉంటూ అన్నీ తెచ్చుకుంటున్నారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన పరిణామాలకు చంద్రబాబు నాయుడు బాధ్యుడు కారు. బొండా ఉమామహేశ్వరరావు కానీ, నందమూరి బాలకృష్ణ కానీ చేసిన వ్యాఖ్యలు కూటమిలోని మిత్రపక్షాలను ఇబ్బందిపెట్టే విధంగా ఉన్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు తానే నడుంబిగించారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. వైరల్ ఫీవర్ బాధపడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఉన్న పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నందమూరి బాలకృష్ణ చిరంజీవి పై చేసిన కామెంట్స్ పై కూడా ఆయన వివరణ ఇచ్చినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ మనసు నొచ్చుకోకుండా చంద్రబాబు తగ్గి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏడు పదులు దాటిన



వయసులో ఆయన తనవద్దకు రావడంతో పవన్ కల్యాణ్ కూడా కూల్ అయినట్లు తెలిసింది. దటీజ్ చంద్రబాబు.

రికార్డుల నుంచి తొలగింపు

హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాను చేసిన వ్యాఖ్యలను సాధారణ కామెంట్స్ గానే తీసుకున్నారు. పైగా తాను అన్నదాంట్లో తప్పేముందని ప్రశ్నించినట్లు తెలిసింది. తాను ఉన్న మాటలే మాట్లాడానని, అక్కడ జరిగిన విషయాన్ని కొందరు సభ్యులు సభతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే తాను ఉండబట్టలేక నిజం చెప్పాల్సి వస్తుందని టీడీపీ నాయకత్వం ముందు తన వాదనను వినిపించినట్లు సమాచారం. వాస్తవానికిశాసనసభలో బాలయ్యచేతనే తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే అందుకు బాలకృష్ణ అంగీకరించలేదని పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు.అందుకే ఇక కామినేని శ్రీనివాస్ చేత శాసనసభలో జీరో అవర్ లో ఇటీవల తన సభలో ప్రస్తావించిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ ను కోరారు. తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి కనుక ఆ వ్యాఖ్యల సందర్భంగా జరిగిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని టీడీపీ నాయకత్వం కామినేని శ్రీనివాస్ చేత చెప్పించినట్లు తెలిసింది. దీంతో కామినేని శ్రీనివాస్ విజ్ఞప్తితో సభలో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. మొత్తం సినీరంగంపై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించారు. రికార్డుల నుంచి సినీరంగంపై వ్యాఖ్యల తొలగింపును జనసేన పార్టీ కూడా స్వాగతించడం విశేషం. అంటే బాలకృష్ణ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. మరొకవైపు సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా నందమూరి బాలకృష్ణ ఎవరినీ అవమానించలేదని అన్నారు. గత ప్రభుత్వంలో నలిగిన ప్రతి సినిమా వాడి కోసం ఆయన గళమెత్తారన్నారు. ఆ ఆవేశం ఎవరిమీద కాదు.. టాలీవుడ్ గౌరవం కోసమేనని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బాలకృష్ణను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే బాలకృష్ణ వ్యాఖ్యలు అప్పటికే రాజకీయదుమారం కావడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటనచేయాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం ఒక టీమ్ అని, టీమ్‌లో ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే మన లక్ష్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. నందమూరి బాలకృష్ణ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోబోనని చెప్పడంతోనే కామినేనిని సహకారంతో ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. తాను కూడా సభలో అందరితో పాటు బాలకృష్ణకు కూడా పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయిందని అంటున్నారు.

## తిరుమలలో మరో వివాదం అన్నను ఇరికిస్తున్న షర్మిల



విజయవాడ, సెప్టెంబర్ 30, షర్మిల మరోసారి తేనె తుట్టను కదిపారు. కూటమిని నిలదీసే క్రమంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యలను బయటపెట్టారు. రెండు రోజుల కిందట తిరుమలను సందర్శించారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా టీటీడీ తరపున 5 వేల ఆలయాలు నిర్మిస్తామని ప్రకటించారు. దళిత వాడలతో పాటు ఎస్సీ కాలనీలో వాటిని నిర్మించడం ద్వారా సనాతన ధర్మంతో పాటు హిందూ సాంప్రదాయాలను విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పిసిసి అధ్యక్షురాలు షర్మిల. దళిత వాడల్లో గుడులు కట్టడం ఏంటని నిలదీసినంత పని చేశారు. వాటిని రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేయవచ్చు కదా అని సలహా ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో దీనిని అడ్డుకుంటామని హెచ్చరించారు. దీనిపై హిందూ ధార్మిక సంఘాలు, హిందుత్వవాదులు, స్వామిజీలు మండిపడుతున్నారు. షర్మిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం అనేది ఒక హిందూ ధార్మిక సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువులు, శ్రీవారి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. టీటీడీకి ప్రతి ఏటా వేలకోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అదే సొమ్ముతో టీటీడీ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ముఖ్యంగా దేవాలయాల నిర్వహణ, ఆసుపత్రుల ఏర్పాటు, సత్రాల నిర్మాణం వంటివి చేపడుతూ వస్తోంది. అందులో భాగంగానే దళితవాడలు, ఎస్సీ కాలనీల్లో ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు ఏపీ సీఎం చంద్రబాబు. కానీ దానిని తప్పుపట్టారు. అదంతా ప్రభుత్వ సొమ్ముగా చెప్పుకొచ్చారు. సెక్యులరిజం ప్రభుత్వం నడుస్తోందని తీవ్ర పదజాలం వాడారు.అయితే ఇప్పుడు షర్మిలపై హిందుత్వవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25 వేల చర్చిలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మితమయ్యాయని ఆరోపిస్తున్నారు. వైసీపీ హయాంలో అన్యమత ప్రచారం పతాక స్థాయికి చేరిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. చర్చిలతో పాటు ముస్లిం ప్రార్థనలయాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన షర్మిల తీరు అలానే ఉంటుందని మండిపడుతున్నారు. అక్కడితో ఆగడం లేదు. ఆస్తి వివాదం నేపథ్యంలోనే అన్నను విభేదించారని.. బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఇద్దరూ సంపాదించిన ఆస్తులు లక్షల కోట్లలో ఉంటాయని.. వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చు కదా? పేద ప్రజలకు ఉపయోగించవచ్చు కదా? అని డిమాండ్ చేస్తున్నారు. షర్మిల తాను వివాదం చేయడమే కాక.. అదే వివాదంలో తన సోదరుడు జగన్మోహన్ రెడ్డిని సైతం తెస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. తద్వారా గత ప్రభుత్వ హయాంలో అన్యమత ప్రచారం, ప్రాధాన్యత ఎక్కువైందని చెప్పించే ప్రయత్నమా? అన్న అనుమానాలకు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి పై అదే ఆగ్రహాన్ని కొనసాగిస్తున్నారు షర్మిల. ఇప్పుడు హిందూ దేవాలయాలపై వ్యాఖ్యానించడం ద్వారా.. జగన్ చర్యలను గుర్తు చేసేలా ఆమె వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## డిజిటల్ బుక్ లో వైసీపీపైనే ఫిర్యాదులు

గుంటూరు, సెప్టెంబర్ 30, తెలుగుదేశం పార్టీ తమ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ బుక్ తీసుకొచ్చింది. అందులో అన్నీ రాసుకుని వడ్డీతో సహా బాకీ తీర్చేస్తామని మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సమయంలో పలుమార్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ తీసుకొచ్చింది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులను ఇందులో నమోదు చేయాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ లాంచ్ చేయడం తెలిసిందే.ఏపీ మాజీ మంత్రి విడదల రజనీకి వైసీపీ డిజిటల్ బుక్‌లో షాక్ తగిలింది. చిలకలూరిపేటలోని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం నాడు వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా విడదల రజినిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ, '2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ ఆఫీసుతో పాటు, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజినీ దాడి చేయించారు. ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశానని' వివరించారు.డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు అనంతరం వచ్చిన టికెట్‌ను చూపించారు. తనకు కనుక జగన్ న్యాయం చేస్తే.. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ యాప్ ద్వారా న్యాయం అందుతుందని నమ్మకం కలుగుతుందన్నారు రావు సుబ్రహ్మణ్యం. ఇందులో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని అందరికీ దీనిపై నమ్మకం కలుగుతుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.వాస్తవానికి మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని తన ఇంటి వద్ద, వైసీపీ నాయకులు, శ్రేణులతో కలిసి వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే. ఇప్పుడు ఆమె మీద నియోజకవర్గం నుంచి ఫిర్యాదు రావడంతో వైసీపీ శ్రేణులు కంగుతిన్నాయి. దీనిపై వైసీపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠ రేపుతోంది.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ?.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అని పార్టీ అధినేత వైఎస్ జగన్ జూఖీఅఖ డిజిటల్ బుక్ ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ ద్వారా దొరుకుతుందన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా, అభయం అని పేర్కొన్నారు.

## 16న నంద్యాలకు మోడీ

కర్నూలు, సెప్టెంబర్ 30, నరేంద్ర మోడీ ఏపీ పర్యటనకు రానున్నారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారు అయింది. అక్టోబర్ 16న కర్నూలు జిల్లా నంద్యాలలో పర్యటించనున్నారు. శ్రీశైలం ఆలయాన్ని సందర్శించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. పురావస్తు శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని పర్యటన నేపథ్యంలో సర్ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అదే రోజు కూటమినేతలతో కలిసి ప్రధాని రోడ్ షోలో పాల్గొంటారు. దీంతో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. పక్కాగా ప్లాన్ చేస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అనేక కొత్త అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు. ఇప్పటికే పూర్తయిన కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ప్రారంభిస్తారు.శ్రీశైలం పుణ్యక్షేత్రానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఆ చరిత్రను వివరించేందుకు పురావస్తు శాఖ ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందిస్తోంది. శ్రీశైలం చారిత్రక ప్రాధాన్యాన్ని ఆయనకు వివరించేందుకు పురావస్తు శాఖ అధికారులు ఒక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. సీఎం కార్యాలయ ఆదేశాల మేరకు తామ్ర శాసనాలతో ఈ ప్రదర్శనను సిద్ధం చేస్తున్నారు. 2021లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా శ్రీశైలం వచ్చినప్పుడు కూడా ఇలాంటి ప్రదర్శనను ఏర్పాటు చేశారు. శ్రీశైలం ఆలయంలో క్రీస్తు శకం 13వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దం వరకు లభించిన అనేక తామ్ర శాసనాలు ఉన్నాయి. ఈ శాసనాలు ఆలయ చరిత్రను వివరిస్తాయి. వాటి గురించి ప్రధాని నరేంద్ర మోడీకి వివరించనున్నారు పురావస్తు శాఖ అధికారులు.అప్పట్లో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని రాజులు సందర్శించేవారు. భారీగా విరాళాలు ఇచ్చేవారు. వాటి వివరాలను రాగి రేకులపై రాసేవారు. ఆలయం పై దాడులు జరిగినప్పుడు, మళ్లీ ఆలయ పునరుద్ధరణ జరిగిన సందర్భాలను కూడా ఈ శాసనాల్లో పొందుపరిచారు. తోకచుక్కలు భూమిపై పడిన సంఘటనలను సైతం ఈ తామ్ర శాసనాల్లో ప్రస్తావించారు. మొత్తం 20 తామ్ర శాసనాల గుత్తులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. వాటిలో 79 రాగిరేకులు కూడా ఉన్నాయి. ఈ శాసనాలు తెలుగు, సాంస్కృతం, దేవనగరి, హిందీ, ఉర్దూ భాషల్లో ఉన్నాయి. ఇప్పటికే ఈ శాసనాల వివరాలతో భారత పురావస్తు సంచాలకులు మునిరత్నం రెడ్డి ఒక పుస్తకం కూడా రాశారు. కాగా ప్రధాని పర్యటనలో భాగంగా రోడ్ షో ఉంటుంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి ప్రధాని ఈ రోడ్ షోలో పాల్గొంటారు.

### ఏపీలో 18 నగరవనాలు

అనంతపురం, సెప్టెంబర్ 30, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. రాష్ట్రంలో కొత్తగా 18 నగర వనాలను ఏర్పాటు చేయాలని కోరింది. అన్ని నియోజకవర్గాల్లో నగర వనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం దిశగా ఇప్పటికే పనులు జరిగాయి. ఇప్పటివరకు 54 నియోజకవర్గాల పరిధిలో 61 పార్కులకు అనుమతి లభించింది. వీటిలో 18 పార్కులను ఇప్పటికే ప్రజల కోసం ప్రారంభించారు. మరో 10 పార్కులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 33 చోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కేంద్రం ఆమోదం తెలిపిన వెంటనే 11 జిల్లాల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో ఈ పార్కులను ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే పెద్ద ప్రణాళికలో భాగమని చెబుతున్నారు అధికారులు.ఇప్పటివరకు మంజూరైన వాటికి అదనంగా, ఇప్పుడు మరో 18 నగర వనాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఈ కొత్త పార్కులను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒక్క నగరవనం కూడా ఏర్పాటు కాలేదు.మాచర్ల ప్రజలుఈ జిల్లాల్లో నగర వనాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని ఇటీవల అటవీశాఖ ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది. బాపట్ల, బాపట్ల జిల్లా చీరాల, శ్రీసత్యసాయి జిల్లా కల్యాణదుర్గం, చిత్తూరు జిల్లా కుప్పం, గజరామం, అనంతపురం, కడప జిల్లా బద్వేల్, కర్నూలు జిల్లా ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా డోన్, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ, శ్రీ సత్యసాయి ఎకోపార్క్‌లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పార్కుల ద్వారా వాతావరణ కాలుష్యానికి చెక్ పెట్టొచ్చంటున్నారు అధికారులు. అందుకే ప్రభుత్వం ఈ నగర వనాలపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో ప్రతి నియోజకర్గంలో ఈ పార్క్‌లను ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది.

# పేర్ని నానికి నో ఆప్షన్...



విజయవాడ, సెప్టెంబర్ 30, మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో జగన్ తిరిగి తన నిర్ణయం మార్చుకున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నాని ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పేర్నినాని పోటీ చేయాలని జగన్ ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నానికి బదులు ఆయన కుమారుడు పేర్నిసాయి కృష్ణమూర్తి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2029 ఎన్నికల్లో పేర్ని నానిని పోటీ చేయాలని ఇటీవల పేర్నినానికి గట్టిగా జగన్ చెప్పినట్లు తెలిసింది. పేర్నినాని కొంత తటపటాయించినా వచ్చే ఎన్నికలు కీలకమని, ఈసారి మాత్రం మీరే పోటీ చేయాలంటూ పేర్ని నానిని ఉద్దేశించి కొంత గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో అందుకు పేర్ని నాని కూడా అంగీకరించినట్లు తెలిసింది. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండేవారు. ఆయన తదనంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న పేర్ని నాని కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పేర్ని నాని విజయం సాధించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి జగన్ వెంటే ఉన్నారు. పేర్ని నాని 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి పేర్ని నాని వైసీపీ నుంచి గెలిచారు. కొల్లు రవీంద్రను ఓడించారు. తర్వాత పేర్ని నాని జగన్ మంత్రివర్గంలో సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు పేర్నినాని మంచి వాగ్దాటి ఉన్న నేతగా పార్టీలో పేరుపొందారు. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చారంటారు. ఆయన తన మాటలతో 2024లో తన కుమారుడు మచిలీపట్నంలో ఓటమి పాలయిన తర్వాత రాష్ట్రంలోనూ వైసీపీ అధికారం కోల్పోయిన పిదప పార్టీకి మౌత్ పీస్ గా తయారయ్యారు. అంశం ఏదైనా పేర్ని నాని మాట్లాడే మాటల్లో ఖచ్చితత్వం ఉంటుందని అంటారు. ఆయన తన వాగ్దాటితో అధికార పక్షంపై విరుచుకుపడతారు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనా, చంద్రబాబుపైనా విమర్శలు చేస్తూ పార్టీ క్యాడర్ లో పేరు తెచ్చుకున్నారు. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లో తనకు అండగా ఉండేదుకు పోటీ చేయాల్సిందేనని ఖచ్చితంగా చెప్పడంతో పేర్ని నాని కూడా అందుకు అంగీకరించినట్లు చెబుతున్నారు. సో.. వచ్చే ఎన్నికల్లో పేర్ని నాని పోటీ చేయడం కోసమే యాక్టివ్ అయ్యారని చెబుతున్నారు.

# సహాయ నిరాకరణలో సచివాలయ ఉద్యోగులు

ఒంగోలు, సెప్టెంబర్ 30, ఏపీలో ఉద్యోగుల సంక్షేమం కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదా? వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు పోరుబాటకు రెడీ అవుతున్నారా? దీని వెనుక అసలేం జరిగింది? వారి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడమే కారణమా? అక్టోబర్ ఒకటిన పింఛన్ల పంపిణీకి దూరంగా ఉండాలని ఉద్యోగులు డిసైడ్ అయ్యారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ఏడాదిగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయంటే అందుకు కారణం వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు. ఇప్పుడు ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు జేఏసీగా ఏర్పడ్డారు. అంచెలంచెలుగా కార్యాచరణను మొదలుపెడుతున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోనున్నారు. తాజాగా అందుకున్న సమచారం మేరకు చాలా జిల్లాల్లో ఉద్యోగులు వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అయినట్టు తెలుస్తోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇదొక సహాయ నిరాకరణగా చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామ-వార్డు సచివాలయం కేంద్రంగా సుమారు 13 శాఖలకు సంబంధించిన పని చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి ఇప్పటివరకు పైస్థాయి అధికారులు మెల్ల మెల్లగా ఆ ఉద్యోగులపై పని భారం పెంచే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు కూడా. కేవలం మాతృ శాఖ పనులు కాకుండా డోర్ టూ డోర్ సర్వేలు చేయిస్తున్నారుసర్వేల పేరుతో ప్రతీ ఇంటికి వారానికి రెండుమూడు సార్లు వెళ్తున్నట్లు చెబుతున్నారు. దీనివల్ల చాలామంది ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. పింఛన్ల పంపిణీ వ్యవహారం కత్తి మీద సాముగా మారింది. ఉదయం ఏడు గంటలకు పింఛన్ల పంపిణీ అయితే తెల్లవారుజాము నుంచే పైస్థాయి అధికారులు ఫోన్లు చేసి ఫీల్డ్‌లో ఉన్నారా? లేరా అంటూ వేధించడం మొదలుపెడుతున్నారని చెబుతున్నారు. నెట్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో తమకు తెలీదు.. ఏదో ఒకటి చేయాలంటూ ఉద్యోగులపై పైస్థాయి అధికారులు ఒత్తిడి చేస్తున్నారట. పింఛన్ల పంపిణీ పూర్తి కాగానే, ఆఫీసుకొచ్చి పెండింగ్‌లో ఉన్న పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. పంచాయతీ సెక్రటరీల నుంచి ఎంపిడిఓలు, ఆ తర్వాత అన్ని శాఖల అధికారుల అజమాయిషీ కొనసాగడంపై తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇతర శాఖల అదనపు పనులు తప్పించాలని చాన్నాళ్లుగా వేడుకుంటున్నారు. అలాగే తమకు ఇచ్చే వేతనాలు మాతృ సంస్థ చెల్లించేలా పలు డిమాండ్లతో రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ రెడీ చేశారు. ఈ నేపథ్యంలో దశలవారీగా ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. ఈనెల 29 అంటే సోమవారం లోపు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. లేకుంటే అక్టోబర్ ఒకటిన సామాజిక పింఛన్లను పంపిణీ చేయబోమని ఇప్పటికే ఆ ఉద్యోగుల జేఏసీ నోటీసు ఇచ్చింది. అంతేకాదు కొన్ని జిల్లాల్లో సిబ్బంది ఇప్పటికే తమ నిరసన వ్యక్తం చేస్తూ అధికారిక వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అవుతున్నారు. ఈ లెక్కన అక్టోబరు ఒకటిన పింఛన్ల మాటేంటన్నది అసలు ప్రశ్న. దీనిపై ప్రభుత్వం జోక్యం చేసుకోకుండే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని అంటున్నారు

# పొంచి ఉన్న సునామీ ముప్పు

కాకినాడ, సెప్టెంబర్ 30 మనదేశంలో గుజరాత్ తర్వాత అతిపెద్ద తీరరేఖ కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు పేరుంది. ఆంధ్రప్రదేశ్లో తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సముద్రానికి దగ్గరగా ఉంటాయి. ఈ ప్రాంతాలలో సముద్ర రవాణా జరుగుతూ ఉంటుంది. అయితే ఈ ప్రాంతాలలో వర్షాలు కురిసినప్పుడు.. సముద్రంలో ఆటుపోట్లు ఏర్పడినప్పుడు సముద్రపు నీరు ముందుకు వస్తుంది. అలల తాకిడి కూడా అధికంగా ఉంటుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలో వర్షాకాలం సముద్రపు ఎగపోటు అధికంగా ఉంటుంది. అలలు ఉప్పొంగుతాయి. ఇక్కడ వర్షాకాలంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంటుంది. నీరు తీవ్రంగా రావడం వల్ల తీర ప్రాంతం నిత్యం కోతకు గురవుతూ ఉంటుంది. ఈసారి వర్షాకాలంలో అంతర్వేది ప్రాంతంలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిత్యం ఈ ప్రాంతంలో సముద్రం అలలతో ఉప్పొంగుతూ ఉంటుంది. కానీ ఈసారి మాత్రం 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయింది. అంతేకాదు తీర ప్రాంతం కూడా మోకాళ్ల లోతు ఒండ్రు మట్టితో నిండిపోయింది. గతంలో ఎన్నడు కూడా ఇలా చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. గతంలో సముద్రం ఇలా వెనక్కి వెళ్లినప్పటికీ సముద్ర మేటల వల్ల అలా జరిగి ఉండేదని.. ఇప్పుడు భయంగా ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయిన సముద్రం ఏ క్షణమైన సరే ముందుకు రావచ్చని.. నష్టాన్ని కలగజేయవచ్చని ఇక్కడి మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అంతర్వేది తీరంలో సముద్రపు అలలు బీభత్సాన్ని సృష్టించేవి. వర్షాకాలంలో దారుణమైన అనుభవాన్ని మిగిల్చేవి. కానీ ఇప్పుడు మాత్రం సముద్రపు అలలు రాకపోగా.. సముద్రమే వెనక్కి వెళ్ళిపోయింది. అది కూడా 500 మీటర్ల వెనక్కి వెళ్లిపోవడం స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు."వర్షాకాలంలో సముద్రం నీరు విపరీతంగా వచ్చేది. అలలు కూడా అదే స్థాయిలో ఉండేవి. కానీ ఇప్పుడు సముద్రపు నీరు వెనక్కి వెళ్ళిపోయింది. చూస్తుంటే ఏదో ప్రమాద హెచ్చరిక లాగా కనిపిస్తోంది. ఒండ్రు మట్టి కూడా విస్తారంగా ఉంది. ఈ నేపథ్యంలో ఏం చేయాలో అర్థం కావడం లేదని" స్థానిక మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ పరిణామాన్ని సునామీకి ముందస్తు హెచ్చరిక అని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. “భగవంతుడిని పూలతో పూజిస్తాం.అదే పూలను కొలిచే గొప్ప సంస్కృతి మన తెలంగాణ సొంతం. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి 9రోజుల పాటు ప్రకృతిని భగవంతుడిగా కొలిచే గొప్ప వేడుక. చివరి రోజైన సద్దుల బతుకమ్మను అక్కా,చెల్లెళ్లు పల్లె,పట్నం తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మహిమగల్ల ఆ గౌరమ్మ తల్లి కృప ప్రజలందరిపై ఉండాలని,పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో,సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# ఓ వైపు జాతీయ వాదం.. మరో వైపు విభజనవాదం

భారతదేశం ప్రస్తుతం రెండు వ్యతిరేక దిశల్లో పయనిస్తోంది. ఒకవైపు జాతీయవాద భావనలు బలపడుతుండగా, మరోవైపు విభజన శక్తులు కూడా ఊపందుకుంటున్నాయి. ఈ విరుద్ధతలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.దేశవ్యాప్తంగా జాతీయవాద భావనలు పటిష్టమవుతున్నాయి. విద్యా సంస్థల్లోనూ ఈ పోకడ స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు, ప్రముఖ యూనివర్శిటీల్లో జాతీయ భావనలతో కూడిన సంఘాలు విజయాలు సాధిస్తున్నాయి. ఇది కేవలం విద్యార్థి రాజకీయాలకే పరిమితం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీలు మరియు పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీలు తమ ఆధిక్యతను నిరూపిస్తున్నాయి.

అంతేకాకుండా, ధార్మిక జాగృతి ఒక ఉద్యమ రూపం దాలుస్తోంది. ఆలయ పర్యటనలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. ఈ ధోరణి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తుంది, కానీ దీనిని విచ్ఛిన్న శక్తులు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. జాతీయవాదం బలపడటం దేశ ఐక్యతకు బలమిస్తుంది, అయితే ఇది అతివాద రూపాలు దాల్చకుండా చూడాలి.జాతీయవాదం పెరుగుతున్నప్పటికీ, దీనికి విరుద్ధంగా కులం, మతం ఆధారిత విభజనలు కూడా బలపడుతున్నాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయాలకే పరిమితం కాదు.. సామాజిక స్థాయిలో కూడా విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలు చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. గతంలో పెద్ద నగరాలకే పరిమితమైన ఈ సమస్య, ఇప్పుడు గ్రామీణ మరియు చిన్న పట్టణాల్లోనూ వ్యాపిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు డిజిటల్ మాధ్యమాల ద్వారా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నట్లు బయటపడుతోంది. ఈ విభజనలు సమాజ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇవి దీర్ఘకాలిక సవాళ్లను సృష్టిస్తాయి.దేశంలో మత ఆధారిత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ప్రముఖ నగరాల్లో విదేశీ భావనలతో కూడిన నినాదాలు, చిహ్నాలు కనిపిస్తున్నాయి, ఇది దేశీయ ఐక్యతకు హానికరం. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఇలాంటి చర్యలకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. మత సంబంధిత చిహ్నాలు నినాదాలు హింసకు దారితీస్తున్నాయి. స్థానిక సంస్కృతి, పండుగలపై అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా ప్రభుత్వాలు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. ఈ ధోరణి మత సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.. సమాజంలో భయాందోళనలను పెంచుతుంది.ఈ విద్వేషాల వెనుక కొన్ని విచ్ఛిన్నకర గ్రూపులు, బయటి ప్రభావాలు ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు దేశాల్లో రాజకీయ మార్పులు జరిగిన తరహాలో, భారతదేశంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న గ్రూపులు స్థానిక స్థాయిలో ప్రభావం చూపుతూ, జాతీయ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. చారిత్రక ఘటనల సమయంలో కూడా ఇలాంటి నినాదాలు, చర్యలు కనిపిస్తున్నాయి, ఇది ఒక వ్యూహాత్మక ప్యాటర్న్‌ను సూచిస్తుంది. ఈ గ్రూపులు సమాజాన్ని విభజించడం ద్వారా దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ప్రభావాలు దీర్ఘకాలంలో దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి.జాతీయవాదం, విచ్ఛిన్న శక్తుల మధ్య ఈ సంఘర్షణ దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఐక్యతను పటిష్టం చేస్తూ, విభజనలను అరికట్టడం అవసరం. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు.

అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్ట్ మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.ప్రభుత్వాలు, సమాజం, విద్యా సంస్థలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవాలి. విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సమతుల్యమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదు.. సామాజిక బాధ్యత కూడా..!

# సోనమ్ కు అష్టదిగ్బంధనం 6న తేలనున్న ఫ్యూచర్

శ్రీనగర్, సెప్టెంబర్ 30, దేశంలో శాంతియుత వాతావరణం కోసం కేంద్ర ప్రయత్నిస్తుంటే.. చిన్నచిన్న ఉద్యోమాలతో దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటి వరకు మణిపూర్‌లో ఉద్యమం జరిగింది. తాజాగా లడఖ్‌లో అల్లర్లు అనూహ్యంగా ప్రారంభమైనప్పటికీ, వాటి వెనుక ఉన్న ప్రణాళిక విస్తృతమైనదే. దీనిని ఒక సడెన్ రెస్పాన్స్ ఉద్యమంగా కాకుండా, చాలా రోజులుగా క్రమంగా నడిపిస్తున్న వ్యూహాత్మక చర్యగా చూడాల్సింది. లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్ట్ మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.ఇంతకు ముందు భారతదేశంలోని పలు ప్రాంతాల్లో వివిధ కారణాల పేరుతో ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. మణిపూర్, మిజోరాంలో హింసా ఘటనలు. బత్తీపూర్ 'దీపాలు ఆర్పేయాలి' ఉద్యమం. 'సర్ రద్దు చేయాలి', 'ఐలవ్ మహ్మద్' వంటి తాత్కాలిక జాతీయ?మత సంబంధిత ఉద్యమాలు. పాలస్తీనా మద్దతు కోసం ఒక వర్గం చేసిన ప్రయత్నం. ఇవన్నీ ప్రభావం చూపడంలో విఫలమైన కారణంగా లడఖ్‌ను కొత్త వేదికగా ఎంచుకున్నారని అనిపిస్తుంది. చిన్న జనాభా (10 వేల వరకు) ఉన్న ప్రాంతంలో ఉద్యమం ప్రారంభించడం ద్వారా కేంద్రానికి కంట్రోల్ చేయడం కష్టమవుతుంది అనే లెక్కలతో ముందుకెళ్లారు.కేంద్రం ఈసారి రెండు ప్రధాన విధానాలను అనుసరించింది. నేరుగా వాంగ్‌చూ అరెస్టు చేయకుండా, ఆయన సంస్థల లైసెన్స్ రద్దు చేసి అడ్డుకోవడం. బయటివారి ప్రమేయాన్ని బహిర్గతం చేసి ఉద్యమం నిజాయితీపై ప్రశ్నలు లేవనెత్తడం. దీంతో మద్దతు కూడగట్టే ప్రయత్నం కొంతమేర బలహీనపడింది. అరెస్ట్ అయిన వారిలో స్థానికేతరులే ఉండటం ద్వారా ఉద్యమం స్థానిక సమస్య కాదని, బయటివారి ప్రేరేపణ అని కేంద్రం నిరూపించాలనుకుంది. అక్టోబర్ 6న జరగనున్న సమావేశం కీలక మలుపు కాగలదు. అంతర్గత అసంతృప్తి, బయటివారి మద్దతు కలగలిపి కొత్త వ్యూహాలతో ముందుకు వచ్చి పరిస్థితిని మరల అశాంతంగా మార్చే అవకాశం ఉంది.లడఖ్‌లోని ఈ ఉద్యమం స్థానిక అసహనం మాత్రమే కాదు, వ్యక్తిగత నష్టాలు, రాజకీయ మద్దతు, అంతర్జాతీయ ప్రభావం అనే మూడు అంశాలు కలగలిపిన ఫలితం. చిన్న జనాభా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ దృష్టి ఆకర్షించే సామర్థ్యం ఉన్న వేదిక కావడంతో దీన్ని పెద్ద ప్రణాళికలో భాగంగా చూడాలి.

## మెగా లబ నందమూరి అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 30 టాలీవుడ్ సీనియర్ హీరోలైన చిరంజీవి – బాలకృష్ణ మధ్య అనుకోని విధంగా ఓ వివాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. హిందూపురం ఎమ్మెల్యే అయిన నందమూరి బాలకృష్ణ.. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చిరంజీవి పేరు ప్రస్తావిస్తూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఇప్పటికే చిరంజీవి ఘాటుగా స్పందించారు. బాలయ్య కామెంట్స్ కు కౌంటర్ గా సుదీర్ఘమైన ప్రకటన విడుదల చేశారు. అయితే ఈ విషయాన్ని మెగా అభిమానులు చాలా సీరియస్ గా తీసుకున్నారు. బాలకృష్ణపై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి రెడీ అయ్యారు.బాలకృష్ణ – చిరంజీవి వివాదం నేపథ్యంలో గత కొన్ని రోజులుగా నెట్టింట్లో మెగా లబ నందమూరి అభిమానుల మధ్య ఫ్యాన్ వార్స్ జరుగుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు చేసుకుంటూ వస్తున్నారు. మెగా ఫ్యాన్స్ మాత్రం ఈ ఇష్యూని సోషల్ మీడియా వరకే పరిమితం చేయాలని అనుకోలేదు. చిరుని అగౌరవ పరిచే విధంగా మాట్లాడిన బాలయ్యపై పోలీస్ కేసు ఫైల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు అఖిల భారత చిరంజీవి యువత నేతృత్వంలో సోమవారం మీటింగ్ పెట్టుకున్నారు.హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలోని ఓ హోటల్లో అఖిల భారత చిరంజీవి యువత అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో ఆంధ్రా, తెలంగాణ మెగా అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణపై రెండు తెలుగు రాష్ట్రాల్లో 300 పైగా పోలీస్ స్టేషన్స్ లో కంప్లైయింట్ చేయాలని తీర్మానించారు. అయితే విషయం చిరంజీవి వరకూ వెళ్లడంతో, అభిమానులకు ఫోన్ చేసి వారించారు. అది మన సంస్కారం కాదని, కేసు పెట్టడంలాంటి పనులు చేయొద్దని హెచ్చరించారు.చిరంజీవి సూచనతో మెగా అభిమానులు వెనక్కి తగ్గారు. బాలకృష్ణపై ఫిర్యాదు చేయాలనే ఆలోచనను విరమించుకున్నారు. ఈ విషయాన్ని మీడియాకి తెలిపారు. మెగాస్టార్ చిరంజీవిపై బాలకృష్ణ చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అసోషియేషన్ నేతృత్వంలో పోలీసులకు ఫిర్యాదు చేయాలని అనుకున్నామని చెప్పారు. ముందుగా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, మరుసటి రోజు 300 పోలీస్ స్టేషన్స్ లో కంప్లైయింట్ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. అయితే చిరంజీవి కాల్ చేసి నచ్చజెప్పడంతో ఫిర్యాదు వాపసు తీసుకున్నామని, తమ ఆలోచన విరమించుకున్నామని, భవిష్యత్ లో ఎవరైనా తమ అభిమాన హీరోపై తప్పుడు స్టేట్మెంట్స్ ఇస్తే ఊరుకునేది లేదని 'అఖిల భారత చిరంజీవి యువత' హెచ్చరించింది.

# సినిమాలపై 100 శాతం టారిఫ్

న్యూయార్క్ సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరగని అన్ని సినిమాలపై 100% టారిఫ్‌లు విధించనున్నట్టు ప్రకటించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్‌లో ఈ ప్రకటన చేస్తూ, "మా సినిమా బిజినెస్‌ను ఇతర దేశాలు చిన్నపిల్లల చేతిలో చాక్లెట్‌ను దొంగిలించినట్లుగా తీసుకున్నాయని" విమర్శించారు. మే నెలలో మొదటిసారిగా ఈ ఆలోచనను ముందుగా ప్రస్తావించిన ట్రంప్, ఇప్పుడు దీన్ని అమలు చేస్తామని ధృవీకరించారు. ట్రంప్ తన పోస్ట్‌లో, "అమెరికా సినిమా పరిశ్రమ మరణిస్తోంది. ఇతర దేశాలు మా ఫిల్మ్‌మేకర్లు, స్టూడియోలను ట్యాక్స్ ఇన్సెంటివ్స్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న అన్ని సినిమాలపై 100% టారిఫ్ విధిస్తాను" అని పేర్కొన్నారు. మేలో మొదటిసారిగా ఈ ఆలోచనను ప్రస్తావించినప్పటికీ, ఇప్పుడు దీన్ని "నేషనల్ సెక్యూరిటీ థ్రెట్"గా పేర్కొని అమలు చేస్తామని చెప్పారు. మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వాయిట్ వంటి హాలీవుడ్ స్టార్లను "స్పెషల్ అంబాసిడర్లు"గా నియమించి, పరిశ్రమను "బిగ్గర్, బెటర్, స్ట్రాంగర్" చేస్తామని హామీ ఇచ్చారు. టారిఫ్‌లు వస్తువులపై మాత్రమే వర్తిస్తాయి, సర్వీసెస్‌పై కాదని ట్రంప్ నిర్ణయం కోర్టుల్లో నిలబడదని కొంత మంది అంటున్నారు. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం అవకాశం ఉంది. యూఎస్ మార్కెట్ భారతీయ సినిమాలకు ముఖ్యమైన ఓవర్సీస్ ఆదాయ మూలం. సంవత్సరానికి సుమారు 100 మిలియన్ డాలర్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు అమలైతే, యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి వెనుకాడతారు. ట్రంప్ ప్రకటన ప్రకారం, యూఎస్ బయట తయారైన అన్ని సినిమాలపై 100 శాతం టారిఫ్ విధిస్తారు. ఉదాహరణకు, ఒక భారతీయ సినిమా యూఎస్ డిస్ట్రిబ్యూటర్ రైట్స్‌ను 1 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తే, అదనంగా 1 మిలియన్ డాలర్ల టారిఫ్ చెల్లించాలి. మొత్తం ఖర్చు 2 మిలియన్ డాలర్లు అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లకు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది, ఫలితంగా టికెట్ ధరలు పెరిగి, ప్రేక్షకులు తగ్గవచ్చు. భారతీయ సినిమాలు యూఎస్‌లో ప్రవాసులు మార్కెట్‌పై ఆధారపడతాయి. ఈ మార్కెట్‌లో హిందీ సినిమాలు 40-60% ఓవర్సీస్ ఆదాయం, సౌత్ ఇండియన్ సినిమాలు 12-70% ఆదాయం పొందుతాయి.గత 10 సంవత్సరాల్లో భారతీయ సినిమాలు యూఎస్ బాక్సాఫీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాయి. ఎఓఆఎ డేటా ప్రకారం, టాప్ 10 సినిమాలు మొత్తం 100 మిలియన్ డాలర్లకు పైగా సంపాదించాయి. ఈ టారిఫ్‌లు అమలైతే, ఇలాంటి హిట్‌లు దూరమవుతాయి. టారిఫ్‌లు అమలైతే, డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమాలు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవచ్చని అంటున్నారు.

# ప్రతి 5 రోజులకు ఒక కొత్త బిలియనీర్

ముంబై సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) భారతదేశంలో గత కొన్నేళ్లుగా ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతోంది. కొత్త పరిశ్రమలు, చాలా పెద్ద కంపెనీలు భారతదేశానికి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోటీశ్వరులు, బిలియనీర్ల సంఖ్య కూడా అదే రీతిగా పెరుగుతోంది. సంపదలో భారతదేశంలో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశంలో ప్రతి 30 నిమిషాలకు ఒక కొత్త కోటీశ్వరుల కుటుంబం తయారవుతోంది. బిలియనీర్ల విషయానికి వస్తే, కొత్త నివేదిక ప్రకారం ప్రతి 5 రోజులకు భారతదేశంలో ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొస్తున్నాడు. ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్ పుడుతున్నప్పుడు, ఈ విషయంలో భారత్ ప్రపంచంలో ఏ స్థానంలో ఉందో ఇక్కడ తెలుసుకుందాం.మెర్సిడేస్ బెంజ్ 2025 ప్రకారం, భారతదేశంలో కోటీశ్వరులు వేగంగా పెరుగుతున్నారు. 2021లో దేశంలో 4.58 లక్షల కోటీశ్వరుల కుటుంబాలు ఉండగా, 2025 నాటికి ఈ సంఖ్య 8.71 లక్షలకు చేరింది. అంటే కేవలం 4 సంవత్సరాలలో దాదాపు 90 శాతం వృద్ధి నమోదైంది. ఈ నివేదికలో మొత్తం ఆస్తి రూ.8.5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న కుటుంబాన్ని కోటీశ్వరులుగా పేర్కొన్నారు. ప్రకారం, ఇప్పుడు ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్యలో భారతదేశం మూడవ స్థానానికి చేరుకుంది. చైనా, అమెరికా తర్వాత, భారతదేశం అత్యధిక బిలియనీర్లు కలిగిన దేశంగా నిలిచింది. భారతదేశంలో ప్రతి 5 రోజులకు ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొస్తున్నాడు. ఇది ఆర్థిక వృద్ధి, స్టార్టప్‌ల విజయం, స్టాక్ మార్కెట్ వృద్ధితో పాటు సాంకేతిక రంగం అద్భుత ఫలితాల ప్రభావం అని అభిప్రాయపడింది. భారతదేశపు కోటీశ్వరుల రాజధానిగా ముంబై నిలిచింది. ఇక్కడ 1.42 లక్షల కోటీశ్వరుల ఫ్యామిలీస్ ఉన్నాయి. మనం రాష్ట్రాల విషయానికి వస్తే, మహారాష్ట్ర అగ్ర స్థానంలో ఉంది. దీని తరువాత తమిళనాడు, ఢిల్లీ, కర్ణాటక నగరాలు ఉన్నాయి. కోటీశ్వరుల సంఖ్య పెరగడానికి కారణం కొత్త టెక్నాలజీ, స్టార్టప్‌లు, ఆర్థిక సేవలు, రియల్ ఎస్టేట్ వేగంగా అభివృద్ధి చెందడం కారణమని చెప్పవచ్చు.

# ఎన్నికలు జరిగేనా..

## కోర్టు ఆదేశాలు కండిషన్స్ అప్లై

## మరాఠ సీన్ రిపీట్ అవుతుందా!

హైదరాబాద్, సెప్టెంబర్ 30, ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు. ఏడాదిగా స్థానిక సమరం తెలంగాణలో హీటెక్కిస్తోంది. ఎప్పుడు రేపోమాపో ఎన్నికలన్నట్లుగానే డెవలప్‌మెంట్స్ కనిపిస్తూ వస్తున్నాయ్. కానీ ఈ సారి ఇంకా డిఫరెంట్ సినారియో ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది.ఓ వైపు రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే..ఇటు తెలంగాణ ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్..అదే రోజు నామినేషన్లు ప్రారంభమవుతాయని ఎస్ఈసీ తెలిపింది. అయితే ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50శాతం దాటడంపై హైకోర్టు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు..తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న కోర్టు ఇచ్చే ఆదేశాలే లోకల్ బాడీ ఎన్నికల ఉన్నట్లా..లేనట్లా అనేది తేల్చనుంది.రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..కావాలంటే ఎన్నికలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు.? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ ప్రశ్నించింది కోర్టు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు పిటిషనర్ తరఫు న్యాయవాది.అయితే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశిందన్న విషయాన్ని లేవనెత్తారు అడ్వకేట్ జనరల్. దీంతో అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది కోర్టు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడగగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ చెప్పింది. ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో అక్టోబర్ 8న హైకోర్టు ఇచ్చే ఆదేశాల మీదే లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది.మహారాష్ట్ర ఎపిసోడ్‌ను గుర్తు చేస్తున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్. మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం..స్థానిక ఎన్నికల్లో 50శాతం లిమిట్‌ను దాటి..రిజర్వేషన్లు పెంచి..ఎన్నికలు వెళ్లింది. ఎన్నికలు అయిపోయాయి. స్థానిక ఎన్నికల కూడా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత ఆరు నెలలకు కోర్టు విచారణ చేపట్టి..ఎన్నికల్లో గెలిచిన వారి సభ్యత్వాలను కూడా రద్దు చేసింది. మళ్లీ రిజర్వేషన్ల కోటా 50శాతానికి లోబడి..ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆర్డర్స్ ప్రకారం మహారాష్ట్రలో మళ్లీ స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న నిబంధనను అతిక్రమించడానికి వీల్లేదు. ఈ క్రమంలో తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా ఇప్పట్లో సాధ్యం కాదన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది కాబట్టి..ఎన్నికలు ఆపొద్దు అనుకుంటే చట్టప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ కాకుండానే ఎలక్షన్స్ జరుగొచ్చు. ఒకవేళ బీసీ కోటా అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే మాత్రం..లోకల్ బాడీ పోల్స్ మరోసారి వాయిదా పడటం ఖాయమని అంటున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్.మరోవైపు ఇప్పటికే గ్రామాల్లో స్థానిక అలజడి స్టార్ట్ అయింది. పోటీ చేసే అభ్యర్థులు ఆల్రెడీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో దసరా పండుగ కూడా వస్తుంది. దీంతో ఎన్నికల బరిలో నిలవాలనుకునే ఆశావహులు కూడా కోర్టు టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరుగుతాయో..వాయిదా పడుతాయో తెల్వదు.ఎన్నికలు జరగవని ఖర్చు పెట్టుకుండా ఉంటే వెనకబడిపోయే పరిస్థితి. ఒకవేళ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా సందర్భంగా యాటలు, లిక్కర్ బాటిల్స్ ఇస్తే ఖర్చు తడిసిమోపెడు అవడం ఖాయం. తీరా అంత ఖర్చు పెట్టి హంగామా చేశాక ఎన్నికలు వాయిదా పడితే పరిస్థితి ఏంటని లోకల్ లీడర్లు కూడా ఆందోళనలో ఉన్నారట. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో..? స్థానిక పోరు ఉన్నట్లా.? లేనట్లా.? అనేది వారం రోజులు వెయిట్ చేయాల్సిందే.

# బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థే

ముంబై సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) భారత్‌తో పాటు విదేశాల్లో డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా, బెదిరింపులు, హత్యలతో సంబంధాలు ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు కెనడా షాకిచ్చింది. బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా కెనడా ప్రకటించింది. క్రిమినల్ కోడ్ ప్రకారం లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించినట్టు కెనడా హోం శాఖ మంత్రి గ్యారీ ఆనందసంగరీ సోమవారం ప్రకటించారు. దీంతో కెనడాలోని బిష్ణోయ్ ముఠా ఆస్తులు (నగదు నుంచి వాహనాలు, ఆస్తి వరకు) స్వాధీనం చేసుకోవడం లేదా స్తంభింపచేయడానికి, ఉగ్రవాద కార్యకలాపాలను నిధులు సమకూర్చడం వంటి వివిధ నేరాలపై ముఠా సభ్యులను విచారించడానికి చట్టబద్ధమైన అధికారం దఖలుపడుతుంది. అంతేకాదు, ఈ గ్యాంగ్ సభ్యులకు కెనడాలోకి ప్రవేశించకుండా అడ్డుకోవచ్చు. ఇటీవల కెనడాలోని స్టాండప్ కమేడియన్ కపిల్ శర్మ రెస్టారెంట్‌పై కాల్పులకు ఈ ముఠాయే బాధ్యత వహించింది.కెనడాలో ఉగ్రవాదం, హింసకు స్థానం లేదు.. ముఖ్యంగా కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని భయపెట్టడం, బెదిరింపు వాతావరణాన్ని సృష్టించే వాటికి స్థానం లేదు." అని కెనడా ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది.కెనడా చట్టం ప్రకారం.. ఇప్పుడు లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌కు చెందిన లేదా వారి ఆధీనంలో ఉన్న ఆస్తులను గుర్తిస్తారు. ఎవరైనా లావాదేవీలు నిర్వహించినా అది నేరంగా పరిగణిస్తారు. అలాగే, ఆ గ్యాంగ్‌ను వినియోగించుకోవడం లేదా వారికి లబ్ది చేకూర్చేందుకు ఉపయోగపడుతుందని తెలిసి నేరుగా గాని పరోక్షంగా గాని ఆస్తి ఇవ్వడం కూడా నేరమే. ఈ ప్రకటనను ట్రూడో ప్రధానిగా ఉన్నప్పుడు భారత్-కెనడా మధ్య జరిగిన దౌత్య యుద్ధం తర్వాత ఇరు దేశాల సంబంధాలను సరిదిద్దుకునే ప్రయత్నంలో కీలక అడుగుగా భావించాలి. ఇదే సమయంలో కెనడా ఎంపీ ఫ్రాంక్ కపుటో బిష్ణోయిపై 'ఉగ్రవాద సంస్థ'గా గుర్తించాలని మంత్రి ఆనందసంగరీని కోరిన నెల రోజుల్లోనే ఈ ప్రకటన రావడం చెప్పుకోదగ్గ అంశం.హోం శాఖ మంత్రికి రాసిన లేఖలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దురాగతాలను, విస్తృత క్రిమినల్ సామ్రాజ్యాన్ని కపుటో ఏకరువు పెట్టారు. అతడు ఓ భయంకర నేర చక్రవర్తి అని, ఈ గ్యాంగ్ హత్యలు, కెనడా పౌరులపై దోపిడీలకు పాల్పడిందని, ఇంకా రాజకీయ, మతపర, సిద్ధాంతపర కారణాల కోసం ఇలాంటి అక్రమ కార్యకలాపాలను నిర్వహిస్తోంది' అని ఆయన పేర్కొన్నారు.'బిష్ణోయి గ్యాంగ్ కార్యకలాపాలు ఉగ్రవాద సంస్థగా గుర్తించేందుకు పునాది. వారు కెనడా, విదేశాల్లో జరిగిన విస్తృత హింసకు బాధ్యత వహించినట్టు స్వయంగా ప్రకటించారు' అని కపుటో తన లేఖను ఎక్స్ (ట్విట్టర్) పంచుకున్నారు. అంతేకాదు, కెనడాలోని సిక్కుల్లో 20 శాతం మంది ఉండే బ్రాంప్టన్ నగర మేయర్ ప్యాట్రిక్ బ్రౌన్, బ్రిటిష్ కొలంబియా ప్రీమియర్ డేవిడ్ ఇబే, అల్బెర్ట్ నే డానియల్ స్మిత్, సర్రే మేయర్ బ్రెండే లాకే వంటి రాజకీయ నాయకులను బిష్ణోయ్ గ్యాంగ్‌పై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

# భారీగా పడిపోతున్న టాటా స్టాక్స్

## 16 కంపెనీల్లో 12 సంస్థల షేర్లు ఢమాల్

ముంబై సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్) భారత స్టాక్ మార్కెట్లలో కొంత కాలంగా నష్టాలు వస్తున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వసూలు చేస్తున్న దిగుమతి సుంకాలు, ఇతర కఠిన నిర్ణయాలతో మార్కెట్లు పడిపోతున్నాయి. ఇన్వెస్టర్లు తీవ్ర ఒత్తిడికి లోనై షేర్లను అమ్మేస్తున్నారని చెప్పొచ్చు. దేశీయ సూచీలు.. సోమవారంతో కలిపి వరుసగా ఏడో సెషన్‌లో నష్టాల్నే నమోదు చేశాయి. దిగ్గజ హెవీవెయిట్ స్టాక్స్ కూడా పతనం అవుతున్నాయి. ఇందులో ప్రధానంగా మనం టాటా గ్రూప్ గురించి మాట్లాడుకోవాలి. దీని కింద డజనుకుపైగా లిస్టెడ్ కంపెనీలు ఉండగా.. ఆ స్టాక్స్ దారుణంగా పడుతున్నాయి. దీంతో టాటా గ్రూప్ మార్కెట్ విలువ ఈ ఏడాదిలోనే ఇప్పటివరకు అంటే 9 నెలల్లో 75 బిలియన్ డాలర్లకుపైగా తగ్గింది. భారత కరెన్సీలో చూస్తే ఇది రూ. 6.6 లక్షల కోట్లుగా ఉంటుంది.ఇక్కడ మరో షాక్ ఏంటంటే.. దీంట్లో ఐదో వంతు ఈ నెల 19 తర్వాతే తగ్గింది. ఇప్పుడు టాటా గ్రూప్‌లోని 16 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ కలిపి గత శుక్రవారం సెషన్‌లో 287 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది మన కరెన్సీలో రూ. 25.25 లక్షల కోట్లుగా చెప్పొచ్చు. దాదాపు రెండేళ్ల తర్వాత ఈ స్థాయికి పడిపోవడం గమనార్హం. ఇటీవల ముఖ్యంగా హెచ్1బీ వీసాల ఫీజుల్ని అమెరికా పెంచడం, ఇతర ఆంక్షలు సహా సైబర్ దాడుల వరకు ఇలా ఎన్నో సవాళ్లు ఎదురవగా.. టాటా గ్రూప్ మార్కెట్ వాల్యుయేషన్ ఈ నెల 19 నుంచే 20 బిలియన్ డాలర్లకుపైగా తగ్గింది. టాటా గ్రూప్‌లో అతిముఖ్యమైన, అతిపెద్దదైన కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్. ఈ ఐటీ కంపెనీ స్టాక్ గత వారంలో 8 శాతానికిపైగా పడిపోయింది. ఒక వారంలో ఇంతలా నష్టపోవడం 2020 తర్వాత ఇదే తొలిసారి. ట్రంప్ సర్కార్.. ఊ1ః వీసాల దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు పెంచడంతో.. ఐటీ కంపెనీలపై ప్రభావం పడుతుంది.

ఈ క్రమంలోనే ఆఫ్ షోర్ కాంట్రాక్స్ విషయంలో.. ఆచితూచి వ్యవహరించాల్సి వస్తోందని.. దీంతో కొన్ని త్రైమాసికాల వరకు కొత్త కాంట్రాక్టుల బుకింగ్స్‌పై ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు.ఇటీవల టాటా గ్రూప్ కంపెనీ జాగ్వార్ ల్యాండ్ రోవర్‌పై సైబర్ అటాక్ జరిగింది. ఈ క్రమంలో దీని పేరెంట్ కంపెనీ టాటా మోటార్స్ షేర్ ధర వారంలో 5 శాతం వరకు పడిపోయింది. దీంతో టాటా గ్రూప్ భవిష్యత్తు అంచనాల్ని మూడీస్ తగ్గించింది. టాటా గ్రూప్‌లోని 16 కంపెనీల్లో 12 సంస్థల షేర్లు ఈ సంవత్సరం పడిపోయాయి. తేజస్ నెట్‌వర్క్స్ తన మార్కెట్ వాల్యూలో సగం కోల్పోయింది. నెల్కో మూడో వంతు పతనమైంది.

# లోకల్ లో జనం "హ్యాండ్" ఇస్తారా? అండగా నిలబడతారా?

హైదరాబాద్, సెప్టెంబర్ 30, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై జనాభిప్రాయం తెలిపే ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది. ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి. కానీ నేడు అలా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమని చెప్పాలి. ఎందుకంటే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో పాటు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు జరిపారన్న దానిపైనే ఈ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే అవకాశముంది. ప్రధానంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాన్నిఅమలు చేసినప్పటికీ యూరియా కొరత కొంత రైతుల్లో అసంతృప్తి ఉంది. మరొకవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో బాగానే విడుదలయ్యాయి. అయినా నిరుద్యోగ యువతలో ఎంత మేరకు అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమవుతుందిఇక ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఇది తమకు పాజిటివ్ గా ఓటింగ్ ఉంటుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా ఒకరకంగా తమకు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు. అయితే ఇచ్చిన హామీలు ఎంతమందికి అమలయ్యాయి? ఎంత మంది లబ్ది పొందారు? గత ప్రభుత్వం లో లబ్ది పొందిన వారితో పాటు ఈ ప్రభుత్వంలో మరికొంత మంది ప్రయోజనం పొందారా? లేక కోత విధించారా? అనేది ఫలితాలను బట్టి వెల్లడవుతుంది. గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి పథకం అమలయ్యేది. ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. ఇలా కొన్ని హామీలను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతుంది. మరి ప్రజలు హ్యాండ్ ఇస్తారా? కాంగ్రెస్ కు అండగా నిలబడతారా? అన్నది ఎన్నికల ఫలితాల మాత్రమే తెలియనుంది.రాష్ట్రంలోని 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 12,733 పంచయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.తెలంగాణలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉండనుంది. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 31 న తొలి విడత పోలింగ్ జరగనుంది. పంచాయతీలకు రెండో విడత పోలింగ్ నవంబరు నాలుగో తేదీన, మూడో విడత నవంబరు 8వ తేదీన నిర్వహించనున్నారు. పోలింత్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ జరగనుంది.

# ఇద్దరు పిల్లలు మించితే అనర్హతే

వరంగల్, సెప్టెంబర్ 30, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (ఎస్ఈసీ) రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. ఆ తరువాత మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిర్వహించనుంది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,67,03,168 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుష ఓటర్లు 81,65,894.. మహిళా ఓటర్లు 85,36,770, ఇతరులు 504 మంది ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఈ ఎన్నిల్లో ముగ్గురు పిల్లలు కలిగిన వారికి పోటీచేసే అవకాశం లేదు.ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మంది ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుందని ఎదురు చూశారు. అదికాస్త జరగకపోవడంతో.. ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు ఈ నిబంధనను ఎత్తివేసి ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. అయితే, ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీచేసే అవకాశం కల్పిస్తారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. తెలంగాణలో ముగ్గురు పిల్లల నిబంధనలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనలో మార్పులు చేశారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఆ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగినవారు కూడా పోటీచేయొచ్చు. గతేడాది నవంబర్ నెలలో.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నాసరే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిపోయింది.అధిక జనాభాను నియంత్రించే క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 మే30వ తేదీ నుంచి ముగ్గురు పిల్లల నిబంధన అమల్లోకి వచ్చింది. 1994లో తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అప్పటి నుంచి స్థానిక ఎన్నికల్లో పోటీకి చాలా మందికి అడ్డంకిగా మారింది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఆనాటి ప్రభుత్వం చట్టం చేసింది. దాదాపు 30ఏళ్లుగా ఈ నిబంధనే కొనసాగుతోంది. అయితే, గతేడాది ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించగా.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు పోటీకి అనర్హులు పోటీచేసేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు పిల్లలు కలిగిన వారికి షాకింగ్ విషయమేనని చెప్పొచ్చు.

## విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్

తిరుపతి విద్యుత్ టవర్ ఎక్కి ఒక వ్యక్తి హల్ చల్ చేసాడు. రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గురువరాజుల పల్లె ఘటన జరిగింది. విద్యుత్ లైన్ టవర్ ఎక్కి రాత్రి నుండి హల్చల్ చేసాడు. టవర్ ఎక్కిన వ్యక్తి సెల్ ఫోన్ ఆధారంగా కర్ణాటక కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. వ్యక్తిని రక్షించే పనిలో రెవిన్యూ,ఫైర్ సిబ్బంది, రేణిగుంట పోలీసులు పడ్డారు.

## శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు

విజయవాడ దసరా మహోత్సవాలు తొమ్మిదో రోజుకి చేరుకున్నాయి. మంగళవారం ఈరోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మను దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా ఆలయానికి తరలివస్తున్నారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది.

# వందశాతం ఓఆర్ తో నాగపూర్ వందేభారత్

హైదరాబాద్, సెప్టెంబర్ 30, భారతీయ రైల్వే శాఖ తీసుకున్న ఒక తెలివైన నిర్ణయం ఇప్పుడు సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కొత్త ఊపిరి పోసింది. ప్యాసింజర్ల రద్దీ లేదనే కారణంగా కోచ్‌ల సంఖ్యను తగ్గించి.. ఆ తరువాత రూట్ మ్యాప్‌లో చేసిన మార్పులు ఇప్పుడు అద్భుతమైన ఫలితాలనిస్తున్నాయి. ఈ ప్రణాళికాబద్ధమైన చర్యలకు రైల్వే శాఖ ఆలోచనకు సలాం కొట్టాల్సిందే.గత సంవత్సరం సెప్టెంబర్‌లో సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య వందేభారత్ సర్వీసు ప్రారంభమైనప్పుడు.. ఇది 20 కోచ్‌లతో నడిచిన దేశంలోనే రెండో సర్వీసుగా నిలిచింది. కానీ, ఆక్యుపెన్సీ రేషియో (సీట్ల వినియోగ నిష్పత్తి) 30 శాతం కూడా నమోదు కాకపోవడంతో.. రైల్వే శాఖ వెంటనే స్పందించి.. కోచ్‌ల సంఖ్యను కేవలం 8కి తగ్గించింది. దీంతో ఈ సర్వీసు మినీ వందేభారత్‌గా మారింది. అయితే.. కోచ్‌లు తగ్గించినా ఆక్యుపెన్సీ కేవలం 75 శాతం నుంచి 85 శాతం మధ్యనే ఉండిపోయింది. దీనిపై దృష్టి పెట్టిన రైల్వే శాఖ లోపం ఎక్కడుందో తెలుసుకునేందుకు ఒక సమగ్ర రూట్ సర్వే నిర్వహించింది.సర్వేలో తేలిందేమిటంటే.. ఈ రూట్‌లో అత్యధిక మంది ప్రయాణికులు నాగ్‌పూర్ లేదా సికింద్రాబాద్‌తో పాటు మంచిర్యాల మరియు సిర్పూర్-కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి ప్రయాణించాలనుకుంటున్నారు. కానీ.. ఈ రెండు ముఖ్యమైన పట్టణాల్లో రైలుకు హాల్ట్ లేదు. ప్రయాణికుల అవసరాలను గుర్తించిన రైల్వే శాఖ వెంటనే అప్రమత్తమై.. పది రోజుల క్రితం ఈ రెండు ప్రాంతాలలో స్టాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.రైల్వే శాఖ తీసుకున్న ఈ వ్యూహ ఫలితం తక్షణమే కనిపించింది. స్టాప్‌లు అందుబాటులోకి వచ్చిన వెంటనే ఆక్యుపెన్సీ రేషియో ఒక్కసారిగా వంద శాతాన్ని మించింది. ప్రస్తుతం ఈ 8 కోచ్‌ల మినీ వందేభారత్‌లో సుమారు 550 సీట్లు ఉండగా.. 600కు పైగా టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఇది రైల్వే అధికారులు ఎంత తెలివైన ఆలోచనతో పని చేశారో తెలియజేస్తుంది.కొత్త స్టాప్‌లు ప్రారంభించిన తరువాత రైల్వే శాఖకు అదనంగా వచ్చిన ఆదాయమే దీని సక్సెస్ ఫార్ములాను రుజువు చేస్తుంది.

సెప్టెంబర్ 22న సికింద్రాబాద్-నాగ్‌పూర్ ట్రిప్‌లో మొత్తం 588 మంది ప్రయాణించారు. ఇందులో అత్యధికంగా నాగ్‌పూర్ (40 శాతం), ఆ తర్వాత మంచిర్యాలలో (18 శాతం) ప్రయాణికులు దిగారు. ఆ ఒక్కరోజు ఈ రెండు కొత్త స్టాప్‌ల ద్వారా రైల్వేకు అదనంగా రూ.2.06 లక్షల ఆదాయం వచ్చింది.

# నిజాం సాగర్ భద్రత ఎంత..

నిజామాబాద్, సెప్టెంబర్ 30, కామారెడ్డి జిల్లాలోని అతి పురాతనమైన నిజాంసాగర్ ప్రాజెక్టు భద్రతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. 100 సంవత్సరాల క్రితం నిజాం కాలంలో నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు కు సరియైన మరమ్మత్తులు లేని కారణంగా శిథిలావస్థకు చేరే పరిస్థితి దాపురించింది. ప్రాజెక్టుపై గుంతలు పడిన అధికారులు పట్టించుకోవడం లేదు. భారీ వర్షాలు కురవడంతో పాటు భారీ వరద ప్రాజెక్టు లోకి వచ్చి చేరుతుండడంతో చిన్న చిన్న గుంతలు పెద్ద గుంతలుగా మారి ప్రాజెక్టు కట్ట పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నూతన ప్రాజెక్టుల నిర్మాణంపై ఉన్న శ్రద్ధ నిజాం కాలంలో నిర్మించిన 100 సంవత్సరాలు పూర్తయిన నిజాంసాగర్ ప్రాజెక్టును కాపాడుకోవడంలో అధికారులు, పాలకులకు భద్రతపై చిత్తశుద్ధి లేదనేది జగమెరిగిన సత్యం. గత నెల రోజుల నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో తరచూ వరద గేట్లు మోరాయిస్తున్నాయి. దానికి తోడు ప్రాజెక్టు కట్టపై ఉన్న రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డుపై మోకాళ్ళోదు గుంతలు ఏర్పడడంతో ప్రాజెక్ట్ భద్రతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మోకాలులోది గుంతలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత అధికారులకు పట్టనట్లు కనిపిస్తోంది. పురాతన ప్రాజెక్టుపై చిన్నపాటి గుంతలు ఏర్పడ్డ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్న ఇవేమీ తమకు పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. గతంలో నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సిబ్బంది తక్కువ ఉండడంతో సరియైన మరమ్మత్తులు చేయలేదు.ఇప్పుడు గతంలో పనిచేసిన గ్రామ సేవకులను నీటిపారుదల శాఖ లో విధుల్లోకి తీసుకోవడంతో సరిపడా సిబ్బంది ఉన్నారు. సిబ్బంది ఉన్న తాత్కాలిక మరమ్మత్తు పనులు చేయడంలో ఇబ్బంది ఏమిటనేది అధికారులకే తెలియాలి. చిన్నపాటి మరమ్మత్తుల సైతం నిర్లక్ష్యం చేస్తూ పోతే పెద్ద ప్రమాదం ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఇకనైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి నిజాంసాగ ర్ ప్రాజెక్టుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రాజెక్టు భద్రతను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే.

# లోకల్ బాడీస్ కసరత్తు షురూ...

అదిలాబాద్, సెప్టెంబర్ 30, ఎంతోకాలంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావాహుల కు రిజర్వేషన్ల స్థానాలు ఖరారు చేయడంతో ఉత్కంఠకు తెరపడింది.జిల్లాలో 15 మండలాల్లో జడ్పిటిసి ఎపిపి స్థానాలకు సంబంధించి ఎన్నికల అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

రిజర్వేషన్ల ప్రకటనతో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాయకుల అంచనాలు కొన్నిచోట్ల తారుమారు కావడం తో గందరగోళంగా మారింది. ఎంతోకాలంగా ప్రాతినిథ్యం వహిస్తున్న చోట్ల రిజర్వేషన్ మారడంతో నాయకులు తలలు పట్టుకుంటున్నారు.ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించేం దుకు వేగవంతంగా ముందుకు సాగడంతో పలు రాజకీయ పార్టీలు సైతం బలమైన నాయకుల వేటలో పడ్డాయి. శనివారం రిజర్వేషన్లను ఖరారు చేయడంతో ప్రధాన పార్టీల అధినాయకులు అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎట్లాగైనా గెలవాలని అధికార పార్టీ నాయకులు ఓవైపు వ్యూహం చేస్తుండగా బిఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగర వెయ్యాలని ఆ పార్టీ నాయకులు వ్యూహరచన చేస్తుండగా బిజెపి పార్టీ ముఖ్య నాయకులు సైతం ఎన్నికల్లో కాషాయం సత్తా చూపాలని చూస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రధాన పార్టీ లు బలమైన అభ్యర్థులను నిలబెట్టి తమ సత్తాను చాటాలని ప్రణాళికలు వేస్తున్నారు.దాదాపు రెండు సంవత్సరాలుగా స్థానిక సం స్థల ప్రాతినిథ్యం లేకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లడం జాప్యం జరుగుతూ వచ్చింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా స్థానిక సంస్థల్లో గెలుపొంది ప్రభుత్వానికి మరింత ఉత్తేజాన్ని నింపేందుకు ఆ పార్టీ అధిష్టానం ముందుకు వెళుతుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ జిల్లాలో మాత్రం ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు లేకపోవడంతో స్థానిక సంస్థల లోనైనా కాంగ్రెస్ ప్రాతినిథ్యం ఉండాలని ఆ పార్టీ అధిష్టానం సీరియస్‌గా ముందు కు వెళుతుంది. జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ప్రాతినిథ్యం వహిస్తుండగా సిర్పూర్ నియోజకవర్గంలో పాల్వాయి హరీష్ బాబు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్ బిజెపి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారి అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆ పార్టీల ఎమ్మెల్యేలు ముందు కు వెళుతున్నారు.రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ వేడి మొదలైంది.

జెడ్పీ బీసీ జనరల్....!

జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని బీసీ జనరల్ కు కేటాయించారు. నూతన జిల్లాలు ఏర్పా టు అయిన తర్వాత మొదటిసారి జిల్లా పరిషత్ చైర్మన్ ఎస్టీ కి కేటాయించగా రెండవసారి చైర్మన్ ను బీసీ జనరల్ కు కేటాయించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బీసీ జనరల్‌కు కేటాయించడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 జడ్పి టిసి స్థానాలలో అత్యధిక స్థానాలను గెలిపించుకొని జడ్పీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయా లని అధికార పార్టీ నాయకులు యోచిస్తున్నా రు.

మొదటిసారి జరిగిన జడ్పీ చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రస్తుత ఎమ్మె ల్యే కోవ లక్ష్మి మొట్టమొదటి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. రెండవసారి కూడా జడ్పీ చైర్మన్ కైవసం చేసుకోవాలని ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతుంది.

ఎంపీపీ రిజర్వేషన్..

లింగాపూర్, సిర్పూర్ యూ, ఆసిఫాబాద్, (ఎస్టీ మహిళ), జైనూర్, బెజ్జూర్, వాంకిడి (ఎస్టీ జనరల్), పెంచికల్ పెట్ (ఎస్సీ మహిళా), దహేగాం(ఎస్సీ జనరల్), చింతలమనేపల్లి, కాగజ్‌నగర్,(బీసీ మహిళ),సిర్పూర్ టీ,రెబ్బెన, కౌటల,(బీసీ జనరల్),తిర్యాణి(జనరల్), కెరమెరి (మహిళ జనరల్)

జడ్పీటీసీ రిజర్వేషన్లు...

ఆసిఫాబాద్, బెజ్జూర్, చింతలమనే పల్లి(ఎస్టీ జనరల్) ,వాంకిడి,దహెగాం (ఎస్టీ మహిళ), సిర్పూర్ యూ(జనరల్),పెంచికల్ పెట్ (ఎస్సీ మహిళా), సిర్పూర్ టీ (ఎస్సీ జనరల్),రె బ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్ (బీసీ మహిళ), జైనూర్, కెరమెరి (బీసీ జనరల్),లింగాపూర్ (జనరల్ మహిళ)కు కేటాయించారు.

# మధురవనం దోపిడీ...

నల్గొండ, సెప్టెంబర్ 30, అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తెరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తెరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు.

ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమిషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తొటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది.

# ఐఏఎస్ ల పై మంత్రుల గుర్రు సీఎంకు కంప్లయింట్

హైదరాబాద్, సెప్టెంబర్ 30, అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ..సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.

ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది.

పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది.గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట.

ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కేటీఆర్ దంపతులు









**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి** జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ పెద్దమ్మతల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) దంపతులు మంగళవారం ఆలయాన్ని సందర్శించారు.
మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన కేటీఆర్ దంపతులు, పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం, ఆలయ అర్చకులు కేటీఆర్ దంపతులను ఆశీర్వదించి, వారికి తీర్థప్రసాదాలు అందజేశారు



## సద్దుల బతుకమ్మ వేడుకలకు రండి గవర్నర్ కు మంత్రి జూపల్లి ఆహ్వానం

ట్యాంక్ బండ్ పై ఇవాళ సాయంత్రం నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు.
మంత్రి వెంట తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ క్రాంతి వల్లూరు ఉన్నారు.

# ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేయాలి.

ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ 75 వేల రూపాయలు రైతుబంధు బాకీ పడింది.

కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు బాకీ పడ్డ 44 వేల ఇచ్చి ఓట్లు అడగాలి.

ఊరూరా బెల్టు షాపులు మైక్రోబ్రూవరీలు పెట్టి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు రేవంత్ రెడ్డి.

కేసీఆర్ తొమ్మిదేళ్లలో 20,000 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ డబ్బు చెల్లించాడు.

ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఒక రూపాయి చెల్లించని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.

అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

కేసీఆర్ కిట్టు బందు, న్యూట్రిషన్ కిట్టు బందు, రైతుబంధు బందు, కళ్యాణ లక్ష్మి బందు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బందు, చివరికి కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డిజిల్ బంద్.

గ్యారంటీలకు టాటా చెప్పిండు లంక బిందెలకు వేట పట్టిండు రేవంత్ రెడ్డి.

సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు.

హరీష్ రావు మాట్లాడుతూ










కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాగి పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం.

వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు.

రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి.

గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి.

కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి.

రైతుబంధు ఇప్పుడైతే 10000 మేము వస్తే 15000 ఇస్తామన్నారు..

పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు.

ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ 75 వేల రూపాయలు రైతుబంధు బాకీ పడింది.

రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా?

కరోనా వచ్చినా కేసీఆర్ గారు ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు.

పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు.

రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాల లోపే ఉన్నారు.

కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది.

200 ఉన్న పెన్షన్ ని కేసీఆర్ 2000 చేసిండు. పదంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్.

కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు.

అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు..

ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి 44వేల రూపాయలు బాకీ పడిండు.

44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి.

అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు.

100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు.

మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్ లైనా ఊసే లేదు.

ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు.

రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు.

4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ.

వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది.

అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం.

18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద ?2,500 ఇస్తామన్నారు.

మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా?

ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది.

యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి.

తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు.

విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా.

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి.

కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెట్టి రిజల్ట్ ఇస్తే కాయితాలు పంచి నీ ఖాతాలో వేసుకున్నావు.

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు.

నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు.

ప్రియాంక గాంధీ హుస్నాబాదులో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా.

జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ కేలండర్ అయింది. 2,00,000 ఉద్యోగాలు భర్తీ లేకుండా పోయినాయి.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎంతెంత బాకీ పడిందో స్పష్టంగా ఈ బాకీ కార్డ్ ద్వారా ప్రజలకు గుర్తు చేయాలి.

మార్పు మార్పు అన్నాడు ఏమైనా మార్పు వచ్చిందా.

కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు.

మార్పు కాదు ఇది ఏమార్పు.

నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి.

నీళ్ల విషయంలో అబద్ధాలు, నియామకాల విషయంలో అబద్ధాలు, నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే.

కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది.

విద్యార్థుల ఫీజు రీఎంబర్స్మెంట్ బంద్ అయింది.

9 ఏళ్లలో 20వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్.

విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చింది. చదువు చెప్పే సార్లకు జీతాలు లేవు.

సగం కాలేజీలు మూతపడే విద్యా దానం చేసిండు రేవంత్ రెడ్డి.

రెండేళ్లలో ఒక్క రూపాయి ఫీజు రీఎంబర్స్మెంట్ డబ్బులు ఇవ్వలేదు.

ఆరోగ్యశ్రీ డబ్బులు ఈయక దావఖానాలో సేవలు బంద్ అయినాయి.

కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ కూడా పోయలేక పోతున్నాడు రేవంత్ రెడ్డి

పండుగ పూట కనీసం కరెంటు బుగ్గలు పెట్టలేని ప్రభుత్వం ఈ చేతకాని ప్రభుత్వం.

గ్యారంటీలకు టాటా చెప్పిండు లంక బిందెలకు వేట పట్టిండు రేవంత్ రెడ్డి.

కంచ గచ్చిబౌలిలో, బంజారా హిల్స్లో, జూబ్లీహిల్స్ లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు.

కేసీఆర్ ఉండంగా ఎట్లుండే తెలంగాణ, రేవంత్ రెడ్డి పాలనలో ఎట్లయింది తెలంగాణ అని ప్రజలకు వివరించాలి.

సన్నవడ్లకు 1300 కోట్ల రూపాయలు బోనస్ బాకీ పడ్డాడు రేవంత్ రెడ్డి.

ముఖ్యమంత్రి తమిళనాడులో అక్కడి గవర్నమెంట్ పొద్దున్న టిఫిన్ పెడుతుంది అని పొగిడిండు.

కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చినంక బంధు పెట్టిండు రేవంత్ రెడ్డి.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కడుపునిండా టిఫిన్ పెట్టిండు కేసీఆర్. నువ్వొచ్చి బంద్ చేసినవ్.

గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదు.

గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు.

కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా..

ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి.

పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు.

ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు.

గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు.

కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి

## అభినయ భరతం సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు





హైదరాబాద్ ప్రతినిధి : సనత్ నగర్‌లో అభినయ భారతం సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వెల్ఫేర్ గ్రౌండ్లో జరిగిన ఈ ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయంగా అందంగా బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో, అభినయ భారతం సొసైటీ నేషనల్ ప్రెసిడెంట్ పి. సునీల్ కుమార్ సతీమణి వైష్ణవి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని శ్రీదేవి రూ. 10,000 నగదు రూపంలో అందుకోగా, రెండో బహుమతిని కావేరి రూ. 7,500, మూడో బహుమతిని మంజుల రూ. 5,000, నాలుగో బహుమతిని శ్రీలత రూ. 3,500గా అందుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెన్నెల రామ్మోహన్, వైయస్సార్ స్టేట్ సెక్రెటరీ జీవన్ రాజ్, టీడీపీ నాయకులు శ్రీపతి సతీష్, సిలిండర్ సూర్యనారాయణ, బీజేపీ సనత్ నగర్ అధ్యక్షులు నరేష్, నాయకులు పోలిమేర సంతోష్ కుమార్, సత్యనారాయణ, మాధవి, స్వప్న గుప్తా తదితరులు పాల్గొన్నారు

## మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో బీసీ నేతల కీలక సమావేశం



సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి,ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాల పై చర్చ

న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్ల పై ఎలా ముందుకు వెళ్ళాలో సమావేశంలో చర్చ

8 వ తేది నాడు కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతామన్న నేతలు42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్తున్నాంతమిళనాడు లో తరహాలో ఇక్కడ కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయితమిళనాడు లో ఇటీవల కోర్టు తీర్పు గవర్నర్,రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని ఉందనీ కోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ లో కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయన్న నేత

## మర్పల్లి గవర్నమెంట్ ఐ టి ఐ ఆయుధపూజ లో ప్రిన్సిపాల్ మరియు సుధీర్,



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 30 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / గవర్నమెంట్ ఐటిఐ లో ఆయుధాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ప్రిన్సిపాల్ మరియు సుధీర్ సంవత్సరాంతము విద్యార్థులు వాడే ఆయుధాలను విద్యార్థులువాడేటప్పుడు ఏ కీడుసంభవించకుండా ఆయుధాలకు శాంతి పూజ జరిపిస్తున్న ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు

## భూచన్ పల్లి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్,మర్పల్లి మండల్,యూత్ అధ్యక్షుడు మధు




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 30( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి / భుచన్ పల్లి గ్రామంలో అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మర్పల్లి మండల్ బి ఆర్ ఎస్ మండల్ యూత్ ప్రెసిడెంట్ మధు మా గ్రామాన్ని మా మండలాన్ని మా జిల్లాని మా రాష్ట్రాన్ని రాష్ట్ర నాయకుల్ని చల్లగా దీవించుమని అమ్మవారికి కోరడమైనది గ్రామాన్ని గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గ్రామం ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని అమ్మవారికి కోరడమైనదని మధు తెలిపారు

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో గుడి గంటలు మాయం 30వేల విలువ చేసే ఇత్తడి గంటలు చోరీ



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్30**ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుడి గంటలు చోరీ జరిగినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు దేశిని మహేష్ తెలిపారు. మంగళవారం ఉదయం గీతా కార్మికులు ఎల్లమ్మ ఆలయం కు పూజ కోసం వెళ్లగా ఆలయంలో ఉన్న 30వేల విలువ చేసే రెండు ఇత్తడి గంటలు కనిపించడం లేదని అన్నారు. గౌడ సంఘ సభ్యులతో కలిసి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతం లో కూడా మూడు సార్లు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందని చోరీ చేసిన వారికి కనుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సాధారణ సర్వసభ సమావేశం



**హైదరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 84వ సాధారణ సర్వసభ సమావేశము అధ్యక్షులు పొనగంటి సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ మన సంఘం ఈరోజు అభివృద్ధి బాటలో ఉందంటే దానికి కారణం సంఘ సభ్యులు రైతులు అని చెప్పారు.రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3శాతం వడ్డీ రాయితీ వర్తించునని చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి, మురుపాయల తిరుపతిరావు,పోల్సాని లింగ రావు,గుజ్జు రాజశేఖర్ రావు,బిట్ల రమాదేవి, పోతుల సమ్మయ్య కుమార్,తక్కలపల్లి రాధిక, ఎజ్జ తిరుపతి,పింగిలి శ్రీలత,మర్రిపల్లి రాజయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు




## దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 30** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దేశిని స్వప్న కోటి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్, ఎలగందుల శ్రీహరి స్వరూప, పిట్టల శ్వేత, రమేష్, దేశిని రాధా సదానందం,భవాని భక్తులు మర్రి మల్లికార్జున్ ఉడుత వెంకటేష్ అఖిల్ ఖలీల్ సునీల్ యువశక్తి యూత్ నాయకులు మారుతి రెడ్డి వినోద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పై నుండి మంజీరా నది వాగులో దూకి యువకుడు గల్లంతు కారులో వచ్చి మంజీరా బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** చౌటకూర్ మండలం శివంపేట బ్రిడ్జి వద్ద బ్రిడ్జి పైనుండి వాగులో దూకి యువకుడు గల్లంతు, కారులో వచ్చి, మంజీరా బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య, జోగిపేట ఇందిరానగర్ కాలనీకి చెందిన, అల్లే లోకేష్,గా గుర్తింపు, గత సంవత్సరం నుండి, క్లింకర, యూట్యూబ్ ఛానల్ నడిపిస్తున్న, యువకుడు, ఇతని ఆత్మహత్యకు కారణాలు ఇంకా వివరాలు తెలియాల్సి ఉందని పుల్కల్ పోలీసులు తెలియజేశారు..

## రాజన్న సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్కు ఆలయ అర్చకులు, వేద పండితులు ఆయనకు శ్రేష్ట మంగళ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రం, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవి, వేములవాడ మండల తహసిల్దార్ విజయప్రకాష్ రావు, ఏ ఈ ఓ జి. శ్రావణ్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు గొట్టం రాజేందర్, గిరి, ఆలయ ఉద్యోగులు కలెక్టర్ దర్శనానికి అవసరమైన సహాయం అందించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల
## మొత్తం ఓటర్లు 3,99,000
## ముఖ్య ఎన్నికల అధికారి శ్రీ సుధర్శన్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 30 %-% రాబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా విడుదలైంది. ఈ జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి (%జజూ%) సుధర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు.

జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. లింగ నిష్పత్తి ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉంది.

ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18%-%19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లు పైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు, మిగతా 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు. విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు.

సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చబడ్డారు, 663 మంది తొలగించబడ్డారు. దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000గా నమోదైంది.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** సెప్టెంబర్ 30, 2025– నిర్మల్:– జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ అధికారి ఎలక్షన్ కోడ్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఎన్నిలక కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో ఎటువంటి రాజకీయ ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్ ఉండకూడదని అన్నారు. రాజకీయ పార్టీల కార్యక్రమాలకు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద ఇప్పటికే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, అధికారులు ఎప్పటికప్పుడు చెక్ పోస్టులను తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎఫ్ఎస్టి, వీఎస్టి, ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని వివరించారు. రూట్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ముందుగానే వెళ్లి, ఆయా మార్గాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో చూడాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు విస్తృత శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 30 :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,శిక్షణ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్,నామినేషన్ల పరిశీలన,పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన,బ్యాలెట్ పేపర్ జారీ,వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్,టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది , గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఈరోజు అందోల్ మండలం జోగిపేటలో, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఈరోజు (ఎన్,ఎం,)గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ జోగిపేటలో,ఎంపిటిసి,జడ్పిటిసి,2025,ఎన్నికల విధానం పైన, ప్రిసైడింగ్,ఆఫీసర్స్,మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కు, ఈరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో ఆందోల్– జోగిపేటకు,సంబంధించిన ప్రిసైడింగ్,మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్, అధికారులు పాల్గొన్నారు, ట్రైనర్ జనార్ధన్, అధికారులకు శిక్షణ ఇస్తున్నారు, ఈ శిక్షణ కార్యక్రమంలో, ఎంపీడీవో, రాజేష్ కుమార్, ఏపీవో, సోమన్నారాయణ, ఎంఈఓ, కృష్ణ, పార్టీ అధ్యక్షుడు పార్టీ అధ్యక్షులు, మానయ్య, తదితరులు పాల్గొన్నారు...

## మృత్యురాలు కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ మరియు మాజీ సర్పంచ్ఆర్థిక సాయం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 30 ( ప్రజాబలం)వికారాబాద్ జిల్లా** :మర్పల్లి /మండల పరిధిలోని లిజంషీద్ పూర్ గ్రామంలో లికొత్త గోల్ల నాగమ్మ(80)లిఈరోజు మంగళవారం ఆకస్మిక మృతి చెందినది..ఈ విషయాన్ని తెలుసు కున్న వికారాబాద్ జిల్లా మాజీ లైబ్రరీ చైర్మెన్ కొండల్ రెడ్డి వారి కుటుంబానికి ఎస్ కే ఆర్ ట్రస్ట్ ద్వారా మాజీ గ్రంథాలయ చైర్మన్ రూ.5000 కుటుంబానికి ఆర్థిక సాయం మరియ గ్రామ మాజీ సర్పంచ్ లిమహమ్మద్ నూరుద్దీన్ వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి అంత్యక్రియలకు లి5వేల రూపాయలు మృత్యురాలు కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు....మరియు మాజీ ఉప సర్పంచ్ లిగొల్ల చంద్రయ్య 2 వేల రూపాయలులిగ్రామస్తులతో కలిసి మృతుడి కుటుంబానికి నగదు ఆర్థిక సాయం అందించారు వారి అంతక్రియల్లో మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు లిమహమ్మద్ నసీరోద్దీన్ లి జంషీద్ పూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల ప్రభు, స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు, గొల్ల సుభాష్, మ్యతరి నర్సింలు, బోయిని నారాయణ,బోయిని మల్లేశం, కొత్త గోల్ల నరేష్ , గొల్ల పాండు, గొల్ల దత్తు గొల్ల కిష్టయ్య, గొల్ల ప్రవీన్, గొల్ల లాలు ప్రసాద్, పాల్గొన్నారు

## పాజుల్ నగర్ గీత కార్మికుల వినూత్న ప్రమాణస్వీకారం.

## కల్లును కల్తీ చేయం, స్వచ్ఛమైన కల్లును అమ్ముతాం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామానికి చెందిన గౌడ కులస్తులు (గీత కార్మికులు) వినూత్న రీతిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతా కార్మికుల జీవనాధారమైన కల్లులో నీళ్ల పోసి కల్తీ చేయకూడదు, పాసి కళ్ళు అమ్మకూడదు, కన్నుల్లో ఇతరాత్ర కెమికల్స్ కల్పకూడదని ఎల్లమ్మ తల్లి సాక్షిగా గీత కార్మికులందరూ పసుపు చేతులో పట్టుకొని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా గ్రామ గీత కార్మికులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన కల్లు తాగి ఆరోగ్యంగా ఉండేందుకు ఈ ప్రమాణ స్వీకారం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార అనేక గ్రామాల గౌడ కులస్తులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దల అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు దుర్గపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్ తో పాటు సంఘానికి చెందిన అనేకమంది గీతా కార్మికులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో ఖరారైన ఎన్నికల రిజర్వేషన్లు




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి పుల్కల్ మండలంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని, అధికారులు రిజర్వేషన్లను ఖరారు చేశారు,పుల్కల్ మండలంలో జడ్పిటిసి స్థానం బీసీ జనరల్ కు,ఎంపీపీకి జనరల్ కు,రిజర్వ్ అయ్యాయి, 9,ఎంపిటిసి స్థానాలతో పాటు,19,గ్రామ పంచాయతీల,రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి, సింగూరు, ఎంపిటిసి (ఎస్సి మహిళ ) ముది మాణిక్యం, (ఎస్సీ జనరల్) పోచారం,మిన్పూర్,( బీసీ మహిళ ) లక్ష్మీ సాగర్, కోడూరు, (బీసీ జనరల్ ) గొంగులూరు,(ఎస్టీ జనరల్ ) పుల్కల్,(జనరల్ మహిళ) పెద్దారెడ్డి పేట, (జనరల్ కు) రిజర్వ్ అయ్యాయి, మండలంలోని 19 గ్రామ పంచాయతీలను పరిశీలిస్తే, ఎస్సీ మహిళలకు 2, జనరల్ మహిళలకు 2, బీసీ మహిళలకు 3, బీసీ జనరల్ కు 3, ఎస్టి మహిళలకు 2, ఎస్టి జనరల్ కు 2, జనరల్ మహిళలకు, 2, జనరల్ 3, పంచాయతీలను రిజర్వ్ చేశారు, గోంగూలూరు, రాయపాడు,పంచాయతీలు, ఎస్సీ మహిళలకు, పోచారం, ముద్దాయి పేట, ఎస్సీ జనరల్,యస్, ఇటిక్యాల, సింగూర్,కోడూర్, బీసీ మహిళలకు, ముది మాణిక్యం,మంతూర్, బస్వాపూర్, బీసీ జనరల్ కు, లాల్ సింగ్ తండా , మిన్పూర్ తాండ, ఎస్టీ మహిళలకు, గోంగూలూరు తాండ, హన్మ్య నాయక్ తాండ, ఎస్టీ జనరల్ కు, ఇసుజుపేట, లక్ష్మీ సాగర్, మిన్పూర్, జనరల్ కు, పెద్ద రెడ్డి పేట, పుల్కల్ కు, జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి, చౌటకూర్ మండలం చౌటకూర్ మండలంలో జడ్పిటిసి ఎంపిపి స్థానాలు, (ఎస్సీ మహిళలకు )రిజర్వ్ అయ్యాయి, మండలంలోని ఆరు ఎంపీటీసీ స్థానాలకు, ఎస్సీ మహిళ కు,1, బీసీ మహిళకు, 2, బీసీ జనరల్ కు,1, జనరల్ కు,1, జనరల్ మహిళకు,1, స్థానాలు రిజర్వ్ అయ్యాయి, (చౌటాకుర్ జనరల్ మహిళలకు,) సుల్తాన్పూర్, శివంపేట, బీసీ మహిళలకు, కొర్పోల్ జనరల్ మహిళలకు, చక్రియల్, బీసీ జనరల్, వెంకట కిష్టాపూర్, ఎస్సీ జనరల్ కు, కేటాయించారు, మండలంలోని 15,గ్రామ పంచాయతీలకు, ఎస్సీ మహిళలకు 2, ఎస్సీ జనరల్ కు 2, బీసీ మహిళలకు 3, బీసీ జనరల్ కు,3, ఎస్సీ జనరల కు,1, జనరల్ కు 2, జనరల్ మహిళలకు,2, చొప్పున అధికారులు రిజర్వ్ చేశారు, లింగంపల్లి, పోసనపల్లి,ఎస్సీ మహిళలకు, బద్రి గూడెం, సుల్తాన్పూర్ ఎస్సీ జనరల్ కు, బొమ్మ రెడ్డిగూడెం,ఎస్సీ జనరల్ కు, చౌటకూర్, తాడ్దాన్ పల్లి, ఉప్పరిగూడెం, బీసీ,మహిళలకు, కొర్పోల్, శివంపేట, వెంకట కిష్టాపూర్, బీసీ, జనరల్ కు, చక్రాల, వెండికోల్, జనరల్, గంగోజిపేట, సరాపల్లి,పంచాయతీలు, జనరల్ మహిళలకు కారలు జనరల్ మహిళలకు ఖరారు చేశారు...




## ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 30 :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడినందున ఎన్నికల కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,శిక్షణ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్,నామినేషన్ల పరిశీలన,పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ ముందు రోజు,పోలింగ్ రోజున తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ రోజున ఓటర్ల గుర్తింపు పరిశీలన,బ్యాలెట్ పేపర్ జారీ,వేలుపై సిరాచుక్క, ప్రిసైడింగ్ అధికారి డైరీ, బ్యాలెట్ అకౌంట్ నిర్వహణ, చాలెంజ్,టెండర్ ఓట్ల జారీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అమలులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించారు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా కానీ సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా 24 గంటలలో పిర్యాదు చేయవచ్చని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు
నిర్వహించొద్దని సూచించారు.
భూపాలపల్లి మున్సిపాల్టీలో ఎన్నికల కోడ్ వర్తించదని కానీ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఫ్లెక్సీలు, పోస్టర్లు, టీవీ యాడ్స్ చేయరాదని తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,
విజయలక్ష్మీ, డీపీఓ శ్రీలత వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి : కమిషనర్ ఆర్ వి కర్ణన్

### పదవి విరమణ పొందిన 19 మంది జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్, సెప్టెంబర్ 30, 2025:
జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.మంగళవారం సాయంత్రం GHMC హెడ్ ఆఫీస్ లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 19 మంది అధికారులు, ఉద్యోగులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ శాలువా , పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు.
ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.



జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ ,పిఆర్ఓ మామిండ్ల దశరథం,%ఖఎఎ% శారద లు పాల్గొన్నారు.డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కు సత్కారంజీహెచ్ఎంసీ లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన సాత్విక్ నాయక్ కుజీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ , పిఆర్ఓ మామిండ్ల దశరథం, జీహెచ్ఎంసీ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. సాత్విక్ నాయక్ ప్రస్థానం స్ఫూర్తిదాయకం అని అదనపు కమిషనర్ తెలిపారు.

## జీహెచ్ఎంసీ ఉద్యోగులు జీవన్ కుమార్, అబ్దుల్ సత్తార్ లకు సన్మానం.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జీహెచ్ఎంసీ ఉద్యోగులు పనిచేస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన జీహెచ్ఎంసీ సహాయ మున్సిపల్ కమిషనర్ జీవన్ కుమార్, మోటార్ సైకిల్ ఆర్డర్ అబ్దుల్ సత్తార్ లకు సిపిఆర్ఓ విభాగం ఘనంగా సన్మానించింది.
జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ పరిపాలన విభాగంలో సహాయ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న జీ జీవన్ కుమార్ గతంలో సిపిఆర్ఓ విభాగం సుదీర్ఘకాలం సేవలందించారు.
సిపిఆర్ఓ విభాగం లో
మోటార్ సైకిల్ ఆర్డర్ గా అబ్దుల్ సత్తార్ పనిచేస్తున్నారు.
వీరిద్దరూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. పిఆర్ఓ మామిండ్ల దశరథం, పూర్వ సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, AMC శారద, పర్యవేక్షకులు మహేశ్వరి, పద్మ, సక్కుబాయి, ఫోటో గ్రాఫర్ రమేష్, ఉద్యోగులు శాలువా , పూల దండలతో ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక

### సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి తుది ఓటరు జాబితా విడుదల**

**అన్ని పోలింగ్ కేంద్రాలకు పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్ లను నియామకం చేయాలి**

**అర్హులందరినీ ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలి**

**రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సమీక్ష**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**
హైదరాబాద్, సెప్టెంబర్ 30, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలనీ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ కోరారు.
త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధ్యక్షతన మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది.
సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ...
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ రోజు తుది ఓటరు జాబితా విడుదల చేశామన్నారు.



తుది జాబితా ప్రకారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 3,98,982 మంది ఓటర్లు ఉన్నాయన్నారు.
ఓటర్లు తమ పేరును ఓటరు జాబితాలో
వెరిఫై చేసుకునేందుకు ECI వెబ్‌సైట్, CEO వెబ్‌సైట్, ERO కార్యాలయం, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ లో సంప్రదించవచ్చునని కమిషనర్ తెలిపారు. రాజకీయ పార్టీలు, పౌరులు ఫారం-6, ఫారం-7, ఫారం-8 లో అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేసుకోవడానికి నామినేషన్ల చివరి తేదీ వరకు అవకాశంఉందన్నారు.
జులై 1, 2025 నాటికి18 ఏళ్లు నిండిన వారు, అర్హులు ఉండి ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకొని వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పడినందువల్ల కొంతమంది ఓటర్లు సమీప పోలింగ్ కేంద్రాలకు మార్చబడ్డారని అన్నారు. కాబట్టి ఓటర్లు తమ వివరాలు ఈసీఐ, సీఈవో వెబ్‌సైట్‌లలో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.
స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికలు జరగడానికి అన్ని రాజకీయ పార్టీలు అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని ఆర్.వి. కర్ణన్ కోరారు.అంతకుముందు తుది జాబితా ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.సమావేశంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ , రాజకీయ పార్టీల తరపున కె. నందేశ్ కుమార్ (బీఎస్పీ), పొన్న వెంకటరమణ, కొల్లూరు పవన్ కుమార్ (బీజేపీ), విజయ్ మల్లంగి (ఆప్), ఎం. శ్రీనివాసరావు (సీపీఐఎం), పి. రాజేశ్ కుమార్ (కాంగ్రెస్), ముఠా జై, ఎ. శ్రీనివాస్ గుప్తా (బీఆర్ఎస్), కె. జోగేందర్ సింగ్, బి.వై. శ్రీకాంత్ (టీడీపీ), సయ్యద్ ఖలీలుద్దీన్ (ఏ ఐ ఎం ఐ ఎం) తదితరులు హాజరయ్యారు.

## కలెక్టరేట్ సద్దుల బతుకమ్మ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాసెప్టెంబర్ 30:**భాద్రపద మాస అమావాస్య రోజున ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమయ్యి ఆశ్వయుజ మాస దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మ గా పూజలందుకున్న బతుకమ్మ.
సద్దుల బతుకమ్మను ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో పేర్చి ఆటాపాటలతో గౌరమ్మను తలుస్తూ తమ సుఖ దుఃఖాలను పాటలరూపంలో పడుతూ ఆటలు ఆడుతూ బతుకమ్మ చుట్టూ చేరి బతుకమ్మ పండగను ఘనంగా కలెక్టరేట్ సిబ్బంది జరుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పీడీ డీఆర్డీఓ సాంబశివ రావు , ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ శివ ప్రసాద్ , డీఐఈవో కిషన్ , డివైఎస్ఓ వై . దామోదర్ రెడ్డి , గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ నుండి హరీష్ బాబు , డివిఏహెచ్ఓ డాక్టర్ జి ప్రభురాజ్ మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం)** శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కామేపల్లి మండలంలో మరియు పండితాపురం గ్రామంలో కొమ్మినేపల్లి శరత్ సెంటర్, కొత్త కాలనీ తిరపయ్య సెంటర్ మరియు పలు మండపాలను సందర్శించి కొలువై ఉన్న అమ్మవారి ని మాజీ జెడ్పిటిసి బిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. సృష్టిలో శక్తికి ధైర్యానికి ప్రతిరూపం దుర్గా అమ్మవారని, అమ్మవారి దయవలన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు ఉండాలని, అదేవిధంగా గ్రామాలలో పంటల తో పచ్చగా కళకళలాడాలని, కోరుకున్నారు. తదనంతరం కొత్త కాలనీ సెంటర్లో శ్రీ మేరా మాయాడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయక్ యువసేన యూత్ నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మల్లి బాబు యాదవ్ ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ



అర్హులైన ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇండ్లు మంజూరు అవుతాయని, రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత తొందరగా నిర్మించుకోవాలని ప్రతి సోమవారం నిర్మాణం స్థాయిని బట్టి నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే బిల్లులు పడతాయని తెలిపారు. వచ్చే నెల 9వ తారీకు నుండి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి హయాంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మనమంతా పూర్తి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, ఎస్ కె రబ్బానీ పాషా, మేకల లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకల మహేష్, భూక్య నాగేంద్రబాబు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ప్రసాదు బాధావత్ నాగరాజు దేరంగుల తిరపయ్య, బండి లక్ష్మీనర్సు, లకావత్ మహేష్, ఎం కృష్ణ ప్రసాద్, బోడ నాగు, బానోత్ సీతారాములు బానోతు ముత్తయ్య, జగపతిబాబు, భాను శ్రీను గుగులోతు ఉపేందర్, జన్నారపు లింగయ్య,
దారావత్ రవి, పిచ్చయ్య, ధరావత్ ఉపేందర్ నంద రవి, దారవత్ మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కుమార దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 30 :** జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపారాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.మహిళల సంక్షేమం దృష్ట్యా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని,ఈ క్రమంలో పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, సంబంధిత గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,జిల్లా విద్యాధికారి యాదయ్య,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్,నామినేషన్,నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.నామినేషన్ల పరిశీలన,ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్: శతాబ్దపు అంకితమైన దేశ నిర్మాణం మరియు నిస్వార్థ సేవ




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) తన శతాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్న ఈ తరుణంలో, అది తన గతంలోని అంకితభావం మరియు నిస్వార్థ సేవను ప్రతిబింబిస్తుంది. నాగ్పూర్‌లో ఒక చిన్న సమావేశంగా మొదలైన ఈ సంస్థ, గత వంద సంవత్సరాలుగా భారతదేశంలో అతిపెద్ద సామాజిక-సాంస్కృతిక ఉద్యమాలలో ఒకటిగా అభివృద్ధి చెందింది. నేడు దీని ప్రభావం దాదాపు ప్రతి భారతీయ గ్రామం మరియు పట్టణంలోకి విస్తరించింది.

%=ూా%ను 1925లో పూజ్యులు డా. కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారు. 19వ శతాబ్దం మధ్యకాలంలో భారతదేశం అనుభవించిన సాంఘిక-మతపరమైన పునరుజ్జీవన ఉద్యమంలో దీని మూలాలను గుర్తించవచ్చు. యువకులను దేశ సేవ, క్రమశిక్షణ, మరియు వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షణ ఇవ్వడానికి సంఘాన్ని ఒక సాధనంగా డా. హెడ్గేవార్ ఉపయోగించారు. వృత్తిరీత్యా వైద్యులైన ఆయన, భారతీయ జీవన విధానంపై లోతైన అవగాహనతో, సంఘటిత సమాజం యొక్క శక్తిని ఊహించారు. అప్పటికి లభించని స్వాతంత్ర్య ఆకాంక్షను కేవలం రాజకీయ బలంగా మాత్రమే కాకుండా, నైతిక బలం మరియు సంస్థాగత నైపుణ్యంగా కూడా మార్చాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన దృష్టిలో, ప్రాంతీయ లేదా వర్గాలుగా విడిపోయిన దేశాన్ని ఒక తరం కాలంలో ఏకం చేయాలి. శారీరక శిక్షణ, మేధోపరమైన చర్చలు మరియు నిస్వార్థ సేవ యొక్క స్ఫూర్తిని పెంపొందించడం ద్వారా ఆయన స్వయంసేవకులలో వ్యక్తిత్వ నిర్మాణం మరియు ఆత్మవిశ్వాసాన్ని నిరంతరం పెంపొందించారు.

సంఘం యొక్క మార్గదర్శక సూత్రం ఏమిటంటే, నిస్వార్థ సేవ ద్వారా వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది. శక్తివంతమైన భారతీయ సమాజం స్థాపనకు వ్యక్తి యొక్క స్వయం సన్నద్ధత మొదటి అడుగు. %=ూా% రాజకీయ సంస్థగా కాకుండా, సామాజిక-సాంస్కృతిక సంస్థగా మిగిలిపోయింది. దీని ప్రధాన ఉద్దేశం రాజకీయ గుర్తింపును కోల్పోవడం కాదు, దేశ నిర్మాణాన్ని పూర్తి చేయడం. దేశ నిర్మాణానికి నిజమైన పరిష్కారం ఉపన్యాసాలు లేదా రాజకీయ చర్యల ద్వారా కాకుండా, సంఘటితం మరియు నిస్వార్థ సేవ యొక్క దృక్పథం ద్వారా నిర్మించబడిన శక్తివంతమైన సమాజం ద్వారా సాధించబడుతుందని సంఘం నమ్ముతుంది.

%=ూా% యొక్క అత్యంత కనిపించే అంశాలలో ఒకటి, కష్టాల సమయాల్లో అది చేసిన నిరంతర సేవ మరియు విపత్తు సహాయక చర్యలు. భూకంపాలు, వరదలు, కరువుల వంటి విపత్తుల్లో RSS బృందాలు తరచుగా మొదట సహాయం అందించడానికి ముందుకు వస్తాయి.

లి గత పెద్ద విపత్తులు: 1993 లాతూర్ భూకంపం, 2001 గుజరాత్ భూకంపం మరియు 2004 సునామీ వంటి పెద్ద విపత్తు సహాయక చర్యలలో సంఘం బాగా గుర్తింపు పొందింది, ఇక్కడ స్వయంసేవకులు రోజుల తరబడి విస్తృతంగా సహాయం అందించారు. బీహార్, ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్రలోని వరద ప్రభావిత ప్రాంతాలలో లక్షలాది మందికి ఆహారం, ఆశ్రయం మరియు ప్రాథమిక అవసరాలను అందించడానికి స్వయంసేవకులు ముందున్నారు.

లి యుద్ధ సమయ సేవ: 1962 చైనా-భారత యుద్ధం సమయంలో, యుద్ధ ప్రయత్నాలకు సహాయం చేయడానికి %=ూా% స్వయంసేవకులు సైన్యానికి సహాయం చేశారు మరియు లాజిస్టిక్స్ నిర్వహణకు మద్దతు ఇచ్చారు, తత్ఫలితంగా 1963లో రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డారు.

లి ఇటీవల సంవత్సరాలలో, మహమ్మారి సమయంలో, స్వయంసేవకులు ఆహార ప్యాకెట్లు అందించడం, ఆసుపత్రి వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి ఆక్సిజన్ సరఫరా వంటి వాటిని అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు.

సుదీర్ఘమైన వంద సంవత్సరాలలో, ఈ సంస్థ యొక్క నిలకడ భారతదేశంలోని లక్షలాది మంది యువకులకు నిస్వార్థ సేవ, క్రమశిక్షణ మరియు త్యాగం యొక్క విలువలతో కూడిన జీవనశైలిగా మిగిలిపోయింది. సంఘం యొక్క నిబద్ధత గల వేలాది మంది స్వయంసేవకులు రాజకీయాలపై తమ సొంత అజెండాను ఉంచకుండా, దేశ సంక్షేమానికి అంకితమై నిరంతరంగా త్యాగం చేస్తున్నారు. ముందుకు చూస్తే, దేశ నిర్మాణం నిస్వార్థ సేవ మరియు ఆత్మవిశ్వాసం ద్వారా సాధించబడుతుందని సంఘం యొక్క వంద సంవత్సరాల ప్రయాణం నిరూపిస్తుంది. దాని నినాదం: సేవా హి పరమో ధర్మః (సేవయే అత్యున్నత ధర్మం) %-% ఇది ప్రతి స్వయంసేవకుడి మనస్సు మరియు ఆత్మపై లోతైన ప్రభావాన్ని చూపే ఒక శక్తివంతమైన ప్రకటనగా పనిచేస్తుంది.

డా.కొండేరు రాకేష్ పొలిటికల్ అనలిస్ట్.


# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,జిల్లా విద్యాధికారి యాదయ్య,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...
పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా,పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ,ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.నామినేషన్ల పరిశీలన,ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కొర్విచెల్మ గ్రామంలో బతుకమ్మ వేడుకలను



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 30 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఇంటి వద్ద తెంచుకున తంగేడు పూవ్వులు,గునుగు పూవ్వులు,సీతమ్మ పువ్వులు,బంతి పువ్వులు, పువ్వులతో కలిపి అలంకారంలో బతుకమ్మ ను పేర్చి సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు బతుకమ్మ ఆటపాటలతో చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఉల్లాసంగా ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం దగ్గర్లో ఉన్న వాగు వెళ్ళి బతుకమ్మ వేడుకలను నిమజ్జనం చేసి పిండి పదార్థాలతో చేసిన సత్తు పిన్నిని పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# గమనం- మననం- విజయం!!

## అలుపెరగని ప్రజా రవాణా సంస్థలో.. ముగిసిన నాలుగేళ్ల పయనం!!








**ప్రజబలం ప్రతినిధి, హైదరాబాద్:** ప్రియమైన టీజీఎస్ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు!! నేను తేది 03.09.2021 నాడు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టీసీకి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాను. మీ అందరి సహాయ సహకారాల వల్ల నాలుగేళ్లకు పైగా ఈ పోస్టింగ్లో కొనసాగాను. నేను బాధ్యతలు స్వీకరించేనాటికి సంస్థ చాలా కష్టకాలంలో ఉంది. ఆ సమయంలో ఆర్థిక లోటుతో సంస్థ మనుగడ ఉంటుందా? లేదా? అనే భయం అందరిలోనూ గూడుకట్టుకుని ఉంది.

అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి సంస్థను బయటికి తీసుకువచ్చేందుకు అందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని.. ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులతో చర్చించాం. అనేక మేధోమథన సదస్సులు నిర్వహించి.. ప్రతి ఉద్యోగిని సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేశాం. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న నానుడిని అందరం కలిసి నిరూపించాం. ఈ నాలుగేళ్లు అనేక ఒడిదొడుకులతో మన ప్రయాణం సాగినప్పటికీ.. మీ అందరి సంపూర్ణ మద్దతుతో సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చగలిగాము. మీ సహకారంతో అనేక కీలక సంస్కరణలను అమలు చేశాం. పాత బస్సులను కొత్త బస్సులతో రిప్లేస్ చేయడం, ఏడాదికి రూ.9000 కోట్లకు పైగా రాబడి సాధించడం, కార్పొరేట్కు దీటుగా తార్నాక ఆస్పత్రిని తీర్చిదిద్దడం, గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల ద్వారా మిమ్మల్ని సాధికారత చేయడం వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాం. మీ అందరి కృషి, పట్టుదలతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని నేను గర్వంగా చెబుతున్నాను.

గత నాలుగేళ్ల కాలంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటూనే.. ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. మీ అందరికీ తెలుసు.. నేను మొదట మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదిన జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న, 2017కు సంబంధించిన 21 శాతం ఫిట్మెంట్ను ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రకటించి.. ఇచ్చాం. పెండింగ్ లో ఉన్న డీఏలన్నింటినీ దశల వారీగా చెల్లించాం. సంస్థకు సేవలు అందించి విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన 2 వేల మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పిచాం. సీనియారిటీ ప్రకారం అధికారులు, ఉద్యోగులందరికీ పదోన్నతులు ఇచ్చాం. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ.కోటి ప్రమాద బీమాను అందజేస్తున్నాం. నేను బాధ్యతలు స్వీకరించిన తర్వాత పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగిని గౌరవ ప్రదంగా సంస్థ తరపున వీడ్కోలు పలుకుతున్నాం. ప్రతి నెల విధిగా ఉద్యోగ విరమణ కార్యక్రమాలను నిర్వహించాం. ప్రస్తుతం ఈ పద్దతి సంస్థ సంప్రదాయంగా మారింది.

ముఖ్యంగా ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని భావించి.. నాలుగేళ్లలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను మూడు సార్లు నిర్వహించాం. 44 వేల ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్స్ను రూపొందించాం. ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు చేయించాం. ఈ ఛాలెంజ్లో వైద్య పరీక్షలు చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలున్న సుమారు 1000 మంది ఉద్యోగుల, వారి జీవిత భాగస్వాముల ప్రాణాలను కాపాడుకున్నాం. తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా రూపొందించుకుని.. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసుకుని సమాజ సేవలో 'మేము సైతం' అంటూ నిరూపించుకున్నాం.


ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లో మనం అమలు చేశాం. ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు ఈ స్కీమ్ ను వినియోగించుకుంటున్నారు. ప్రయాణికులను క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ప్రతి ఒక్క సిబ్బంది కృషి ఉంది.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల సహకారంతో ఆర్టీసీ తిరిగి తన కాళ్లపై తాను నిలబడేలా కృషి చేశాం. సంస్థ ప్రకటించిన ప్రతి ఛాలెంజ్ ను విజయవంతం చేశాం. ఈ మహాయజ్ఞంలో నాతో కలిసి పనిచేసిన ప్రతి అధికారికి, ఉద్యోగికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను. గతంలోనూ మీరే సంస్థలో విధులు నిర్వర్తించారు. అప్పుడు ఇప్పుడూ సంస్థలో ఎంత తేడా వచ్చిందో మీకు తెలియనిది కాదు.

ముఖ్యంగా మీ అందరికీ తెలియజేసేది ఏమిటంటే.. ఒక మహాకవి చెప్పినట్లుగా 'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురుచూసి మోసపోకుమా' అన్నది నిజం. సంస్థలోని ప్రతి ఉద్యోగి కూడా ఈ సంస్థ నాది అనే భావనతో శక్తివంచన లేకుండా అంకితభావంతో ప్రతి క్షణాన్ని ఒక సవాల్ గా తీసుకుని ముందుకెళ్లాలి. ప్రయాణికులకు మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందినట్లైతే, సంస్థ రాబోయే కాలంలో ఎంతో వృద్ధి చెందుతుందనే నమ్మకం నాకుంది. 'ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లు' అనే విషయం ఎప్పుడు మన హృదయాల్లో నాటుకుపోవాలి. ప్రయాణికుల పట్ల చాలా గౌరవంతో మెలగాలి.

చివరగా.. ఆర్టీసీకి పరిమిత కాలంలో అపరిమిత పేరు ప్రతిష్ఠలు దక్కడంలో మనమంతా చేయి చేయి కలిపి పనిచేశాం. భవిష్యత్లోనూ మీరంతా ఇలానే పనిచేస్తూ దేశంలోనే అత్యున్నత రవాణా సంస్థగా.. మన టీజీఎస్ఆర్టీసీని నిలబెడతారని ఆశిస్తున్నాను. ఆర్టీసీతో నాలుగేళ్ల ఈ పయనం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది. భవిష్యత్లో నేను ఎక్కడ ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థవ్యవస్థకు, ఈ గొప్ప సంస్థకు నా మద్దతు కొనసాగుతుంది. ప్రజలకు రవాణా సేవలందించే ఈ గొప్ప సంస్థలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ..

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం)** సూర్యాపేట జిల్లా కోదాడ మండలం బాలాజీనగర్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనకి చేశారు గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను నిల్వలను తనిఖీ చేశారు ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు ఎగుమతులు దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు గోడౌన్ లో ఉన్న స్టాప్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు



## దుర్గమ్మ తల్లి మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 30 ప్రజాబలం** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్లో రెండు దుర్గమ్మ తల్లి మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ అన్నదాన కార్యక్రమాలకు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేసి దుర్గమ్మ తల్లిని డివిజన్లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఎల్లవేళల చల్లగా ఉండాలని దుర్గామాతని కోరుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాము కార్పొరేటర్ గారి చేతుల మీదగా ప్రారంభించగ అన్నదాన కార్యక్రమానికి జనాలు భారీ ఎత్తున తరలివచ్చి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు జవాన్ నాగరాజు నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య రవి ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/మంగళవారం నాడు దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా సాయుధ పోలీస్ కార్యాలయంలో ఆయుధ పూజ, మోటర్ వెహికల్ సెక్షన్ లో వాహన పూజలను నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షించడంలో,నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని,రానున్న స్థానిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి సంగారెడ్డి అదనపు ఎస్పీ రఘునందన్ రావ్,డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎ.ఆర్.డియస్పి నరేందర్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, మరియు డానియెల్ ఇన్స్పెక్టర్ రమేష్ ఎ.ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్...




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు,కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు,రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు,సమావేశాలు నిర్వహించరాదని,శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు,అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com